www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 84 శుక్రవారం, డిసెంబర్ 19, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మహాత్ముడిని అవమానించారు

- రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంకగాంధీ




### పంచాయితీ ఫలితాలు మా పాలనకు
# గీటురాయి

- రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
- ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్దిగా మసలుకోవాలి



**హైదరాబాద్, 18 :** మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్య వాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో మిగతా2లో...

## ప్రధాని మోడీకి మరో గౌరవం

ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం



### స్థానిక ఎన్నికల్లో
## బలపడ్డాం

- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**యాదాద్రిభువనగిరి,డిసెంబర్ 18 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలోభాగంగా ఆయన మాట్లాడుతూ.. ' మిగతా2లో...




## శాంతిభద్రతల్లో రాజీ పడొద్దు

- కలెక్టర్ల సమావేశంలో డిప్యూటి సిఎం

**అమరావతి,డిసెంబర్ 18 :** శాంతి భద్రతల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు కఠినంగా ఉండాలని డిప్యూటీ సీఎం అన్నారు. శాంతి భద్రతలపై సమీక్షలో వివిధ అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే నేరాలను అస్సలు ఉపేక్షించొద్దని చెప్పారు.

మిగతా2లో...

### వీబీ జీ రామ్ జీ' బిల్లుకు
## లోక్‌సభ ఆమోదం



- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీరామ్ జీ' పేరుతో తీసుకు వచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపి ంది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరస నల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండిం గ్ కమిటీకి పంపించాలని డిమాం డ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొ చ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' మిగతా2లో...

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు
- పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్
- అభినందించిన డిప్యూటీ సిఎం పవన్ తదితరులు




### జిల్లా పరిషత్ ఎన్నికలకు
## సిద్ధం కండి

- భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
- సర్పంచ్ ఎన్నిక లఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్




### ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై
## త్వరలో నిర్ణయం

- అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం
- ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్ 18:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశా ంతమైన వాతావరణం లో, ప్రజా స్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించిన ందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిన ందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వే షన్లను సాధించడంపై మిగతా2లో...

### తెలంగాణ సర్కార్‌కు
# భారీ ఊరట

- 102 ఎకరాల భూమి అటవీశాఖదే అని తేల్చిన సుప్రీం
- స్వాధీనం చేసుకుని నోటిఫై చేయాలని సిఎస్‌కు ఆదేశం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభిం చింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపం లోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

**అమరావతి,డిసెంబర్ 18 :** ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కర ణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయ కమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్ర మంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

(వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లుకు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్దాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్దాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది.

తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. అనంతరం సభను వాయిదా వేశారు.

# పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్దంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమతి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి

**యాదాద్రి భువనగరి,డిసెంబర్ 18 :** జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లళెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నేదున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

# ప్రధాని మోడీకి మరో గౌరవం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 :** భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

# మహాత్ముడిని అవమానించారు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 18 :** మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోట్గి÷ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది. దీంతో 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదం ఓ కొలిక్కి వచ్చింది.

# శాంతిభద్రతల్లో రాజీ పడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

15 శాతం వృద్ధిరేటు సాధించాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. నేరాల్లో నిర్లిప్తంగా ఉండటం సరికాదని పవన్ కళ్యాణ్ సూచించారు.'15 శాతం వృద్ధి రేటు సాధించాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యం. విశాఖలో కొందరు ఆకస్మికంగా వచ్చి దాడి చేస్తే పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినా ఏమీ పట్టించుకోలేదు. కొందరు రాజకీయ నేతలు దీని వెనుక ఉన్నారు, చర్యలు తీసుకోకపోవటం ఇబ్బందికరం. నేరాల్లో నిర్లిప్తంగా ఉండటం సరికాదు. అధికారంలో ఉండి కూడా ఏమీ చేయటం లేదనే విమర్శలు ఎదుర్కోంటున్నాం. కఠినంగా వ్యవహరించాలని ఎస్పీలు, కలెక్టర్లను ఆదేశిస్తున్నాం. ప్రజాప్రయోజనాలకు విఘాతం కలిగించేలా జరుగుతున్న నేరాల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు' అని కలెక్టర్లు, ఎస్పీలతో డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.ఇక 22వ తేదీన జనసేన 'పదవి బాధ్యత' సమావేశం జరగనుంది. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ తరఫున నామినేటెడ్ పదవులు పొందిన వారితో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నారు. వారికి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశర చేస్తారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయిలో వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా స్థాయి పదవులు, ఏఎంసీ, పిఏసిఎస్, నీటి సంఘాలలో నామినేటెడ్ పదవులకు ఎంపికైన వారు ఈ సమావేశంలో పాల్గొంటారు.

# స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

(మొదటి పేజీ తరువాయి)

యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథ కాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం మీద గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ. బీఆర్ఎస్‌నే ఫిరాయింపుల మొదటి ప్రోత్సహించింది. ప్రభుత్వం ఒత్తిడితో స్పీకర్ రాజ్యాంగం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. రాహుల్ గాంధీ సోనియాగాంధీ వారి వారి కేసులలో బెయిల్ పై ఉన్నారు. బీజేపీ వారిపై కేసు పెట్టలేదు దర్యాప్తు సంస్థలు కేసు పెట్టాయి. మా పార్టీ కార్యాలయంలపై దాడి చేస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే కాంగ్రెస్ పార్టీదే పూర్తి బాధ్యత' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

# ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్


(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహరు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
శుక్రవారం, డిసెంబర్ 19, 2025



## రామప్ప దేవాలయం ను సందర్శించిన సెంట్రల్ రైల్వే కమీషనర్





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18(పీపుల్స్ న్యూస్):**వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని గురువారం సెంట్రల్ రైల్వే సీనియర్ కమీషనర్(ఆర్ పి ఎఫ్) సిహెచ్ చిత్రేష్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమా శంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి శేష వస్త్రాలు బహుకరించారు. ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీసులు, పోలీస్ పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు


## తెలంగాణ గౌడ సంఘం చిట్యాల మండల అధ్యక్షునిగా బుర్ర లక్ష్మణ్ గౌడ్



**చిట్యాల ప్రతినిధి డిసెంబర్ 18 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాల పల్లి జిల్లా చిట్యాల మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన బుర్ర లక్ష్మణ్ గౌడ్ నియమితు లయ్యారు. ఈ మేరకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఆదేశాను సారం తెలంగాణ శ్రీపతి ప్రభాకర్ గౌడ్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్మణ్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా గౌడ్ ల హక్కుల కోసం సమస్యల కోసం ఏనలేని పోరా టాలు చేస్తూ..గౌడ్‌లను ఐకమత్యం చేస్తూ.. గౌడజాతి కోసం కృషి చేస్తున్నందుకు ఆయనను మండలాధ్యక్షుడుగా ప్రకటించడం జరిగిందన్నా రు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మరింత బాధ్యతతో గౌడుల ఐక్యత కోసం,గౌడ సంఘంసమస్యల కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రలో చీకటి రోజు

**మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 18( పీపుల్స్ న్యూస్) :**దేశ చరిత్రలో ఈ రోజును ఒక చీకటి రోజుగా భావిస్తున్నానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ లు తీవ్రంగా ఖండించారు. గురు వారం ఆమె తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోడీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందన్నారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగిం చడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా "గాంధీ ముక్త భారత్ 2047" చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందుకెళ్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి నాయకుల విచిత్రమైన వింత పోకడ

**సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా కాంగ్రెస్ తో లోపాయికారి ఒప్పందం**
**-పార్టీ పటిష్టతను దిగజారుస్తున్న బిజెపి నాయకులు**
**-రోజురోజుకు దిగజారిపోతున్న నాయకత్వం..పట్టించుకోని బిజెపి అధిష్టానం**
**-అధిష్టానం దృష్టి సారించకపోతే బిజెపి కనుమరుగవడం ఖాయం**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి డిసెంబర్ 18( పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు విచిత్రమైన వింత పోకడలతో పార్టీ సిద్ధాంతాల ను తాకట్టు పెడుతున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకొని..కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతు తెలిపి..వారి విజయంలో కీలక పాత్ర పోషించారు. బిజెపి ప్రతిష్టతను గంగలో కలుపుతూ..పార్టీకి ద్రోహం చేస్తున్నారు. మండలంలో అధికార పార్టీకి దీటుగా ఉండే బిజెపిని మండలంలోని నాయకులు వారి స్వార్థపూరితమైన వైఖరితో పార్టీని కనుమరుగు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి..మండలంలో బిజెపి ని బలోపేతం చేయాల్సిన నాయకత్వం..అందుకు విరుద్ధంగా, పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ..బిజెపికి బద్ధ శత్రువైన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఇక్కడి బిజెపి నాయ కులు పోటీపడుతూ..పార్టీకి తీరని నష్టాన్ని చేస్తున్నారు. అయినప్పటికీ అధిష్టానం జోక్యం చేసు కోకపోవడంతో మొగుళ్ళపల్లి మండలంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకుల ఇష్టారాజ్యంతో, వింత పోకడలతో పార్టీ పరిస్థితి మరింత దిగజారుతుందని మండలంలో విశ్లేషకులు భావిస్తున్నారు

## పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా భగవాన్ రెడ్డికి శాలువాతో సన్మానించిన ములుగు జిల్లా జర్నలిస్టులు




**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (పీపుల్స్ న్యూస్) :** పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్గా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల్ రామంజపూర్ గ్రామానికి చెందిన బైరెడ్డి భగవాన్ రెడ్డి ఎన్నికయ్యారు. కాగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలో బైరెడ్డి భగవాన్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులతోపాటు ములుగు జిల్లా జర్నలిస్టులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మంత్రి సీతక్క తో పాటు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన వంతు సహాయ సహకారాలను ములుగు జిల్లా ప్రజలకు అందిస్తానని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని భగవాన్ రెడ్డి అన్నారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా ములుగు జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఆయన తెలిపారు. తాను మొదటి నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేశానని తన సేవలను గుర్తించిన అధిష్టానం తనకు డైరెక్టర్గా అవకాశం కల్పించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు

## సకాలంలో రైతులకు ఎరువులు

**ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18( పీపుల్స్ న్యూస్):**రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలి పారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని,ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని,ఒక విడత ఎరు వులు తీసుకున్న తర్వాత,తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికే షన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓ లకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్‌కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొ న్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## రేగొండ ఎం జె పి విద్యార్థులకు గణిత ఒలంపియాడ్ పరీక్ష

**నిర్వాహకులచే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిక్షనరీలు అందజేత.**






**రేగొండ,డిసెంబర్18(పీపుల్స్ న్యూస్):**రేగొండ మండల కేంద్రంలోని ఎం జె పి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం డిసెంబర్ 22 పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణిత ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. 22న గణిత దినోత్సవన్ని పురస్కరించుకొని గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని ఎం జె పి బాలురు రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 78 మంది విద్యార్థులకు గణిత ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించారు. గణిత ఒలంపియాడ్ పరీక్షలో మంచి ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతులుగా ట్రస్ట నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గణిత ఒలంపియాడ్ పరీక్షలు విద్యార్థులకు సమస్య పరిష్కార నైపుణ్యాలను,వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని,, వారిలో దాగి ఉన్న గణిత జ్ఞానము బయటకి వస్తుందని తెలుపుతూ మధురమ్మ ట్రస్ట్ వారు ఈ సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించి, ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమని తెలి పారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ 2011 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యా ర్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం, గణితంలో ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నాను అని తెలిపారు. అనంతరము ప్రతిభ కనబరిచిన జి సాయి కిరణ్, కె గణేష్, ఈ రవికుమార్, ఎస్ సిద్ధార్థ, వి ఉజ్వల్, కె రామ్ చరణ్, ఆర్ విశాల్, కె అరవింద్,ఎస్ కళ్యాణ్ రామ్, పి రాజేష్ కుమార్ లను అధ్యాపక బృందము అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సిహెచ్ అశోక్, ఇ సంజీవ,యు మహేందర్, సతీష్ ,కుమార్ ,ఎస్ సరిత పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలనకు సర్వే చేపట్టాలి..

**జిల్లా వైద్య శాఖ ఆరోగ్య అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్**
**కోటంచ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కుష్టి నిర్మూలన ర్యాలీ ప్రారంభం.**





**రేగొండ, డిసెంబర్18(పీపుల్స్ న్యూస్):**కుస్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇంటింటి సర్వే తో వ్యాధిని గుర్తించి నిర్మూలించే కార్యక్రమాలను చేపట్టాల ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఈనెల 18 నుంచి 31 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం రేగొండ మండల పిహెచ్చి పరిధి కొడవటంచ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి నిర్మూలన(ఎల్సిడిసి) సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ వైద్యాధికారులతో కలిసి సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా శరీరంపై స్పర్శ లేని రాగి మచ్చలు, మద్దుబారిన స్పర్శ లేని మచ్చలు గుర్తించి కుష్టి వ్యాధి నిర్మూలనకు ఎం డి టి( బహుళ ఔషధ చికిత్స) ద్వారా వ్యాధి ఆరు నెలల నుండి 12 నెలలకు పూర్తిగా నయమవుతుందని వ్యాధిగ్రస్తులకు తెలపాలన్నారు. చర్మంపై రాగి రంగు మచ్చలు ఉండి ఉండదని చికిత్స కోసం దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. స్పర్శ లేని ఐదు మచ్చలు ఉంటే ఆరు నెలలు చికిత్స అందించి మందులు అందిస్తారని, స్పర్శ లేని ఐదు మచ్చల కంటే ఎక్కువ ఉంటే సంవత్సరం పాటు మందులు అందించి కుష్టి వ్యాధి నిర్మూలనకు ఆరోగ్యశాఖ కృషి చేస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కుష్టి వ్యాధి నిర్మూలనకు ఆశా కార్యకర్తలు , ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, రేగొండ పిహెచ్చి వైద్య అధికారి డాక్టర్ హిమబిందు, డాక్టర్ రూపేష్,పీఎంవో మల్లయ్య, డిపిఎమ్ఓ ఇర్య నాయక్, వైద్య సిబ్బంది ఎం వసంత, ఎర్రబాటి రామారావు, ఏ రమాదేవి, ఆశ కార్యకర్తలు తిరుపతమ్మ, విజయ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీనగర్ ఇండిపెండెంట్ సర్పంచ్ బొజ్జం మమత సురేష్ కాంగ్రెస్ లో చేరిక

**సర్పంచి దంపతులకు కాంగ్రెస్ కండువా కప్పిన ఎమ్మెల్యే గండ్ర..**



**రేగొండ,డిసెంబర్ 18(పీపుల్స్ న్యూస్):** మొదటి విడత సాధారణ ఎన్నికల్లో స్థానిక సర్పంచ్లుగా గెలిచిన ఇండిపెండెంట్ సర్పంచ్లు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొంటున్నారు. గోరి కొత్తపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బొజ్జం మమత - సురేష్ (ఇండిపెండెంట్) సర్పంచ్ గా గెలిచి గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ మమత సురేష్ దంపతులతో పాటు ఉపసర్పంచి వనపర్తి శ్రీను వార్డు సభ్యులు కాంగ్రెస్లో చేరగా ఎమ్మెల్యే గండ్ర వారిని సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువాలను స్వాగతించారు. కాంగ్రెస్లో చేరిన వారిలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలిచిన బొజ్జం మమత సురేష్ ఉప సర్పంచ్ వనపర్తి శ్రీను మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్న అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్తన్న వెంట నడిచి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సందెల మధుకర్ ఆధ్వర్యంలో సర్పంచి దంపతులు ఉపసర్పంచి ఎమ్మెల్యే గండ్ర సత్తన్న చేరినారు.

# వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత





**గోదావరిఖని డిసెంబర్ 18 (పీపుల్స్ న్యూస్):** రామగుండం 21,22 డివిజన్లో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మీ పురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతంతో బాధపడు తున్నడు,ఇటీవల అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడు విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,వ్యాల్ల హరీష్ రెడ్డి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. అదేవిధంగా ఒక్కో కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరపున క ృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ క ృష? స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి,బోట్ల పోషం, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ అధికారప్రతినిధి బూరుగు వంశీ క ృష?, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్,మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్.**





**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ):** పోలీస్ , మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ పేర్కొన్నారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వర్షాకాలపు సవాళ్లు ప్రజా భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ అధ్యక్షతన గురువారం టీజీ ఐసీసీసీ నందు వివిధ శాఖల ఉన్నతాధికారులతో 'కన్వర్జెన్స్ సమావేశం' నిర్వహించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్, హైదరాబాదు, రాచకొండ , సైబరాబాద్ కమిషనరేట్లు, హైడ్రా, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ప్రధాన జంక్షన్లలో రద్దీని తగ్గించేందుకు రోడ్ల మరమ్మతులు పెండింగ్లో ఉన్న జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనులను వేగవంతం చేయాలని నిర?యించారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవకుండా ఉండేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంపై చర్చించారు. మలక్పేట వంటి ప్రాంతాల్లో విజయవంతమైన 'రోబోటిక్ క్లీనింగ్' విధానాన్ని అన్ని వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద అమలు చేయాలని నిర?యించారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న బస్ స్టాప్లను రోడ్డు వెడల్పు ఎక్కువగా ఉన్న చోటికి మార్చడం, రోడ్డు మధ్యలో ఉన్న సులాబ్ కాంప్లెక్సులను తొలగించడం , పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంపై చర్చించారు.నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచడానికి ఇతర స్థలలో కూడా మల్టీ లెవల్ పార్కింగ్ సదుపాయము ఏర్పాట్లు చేయాలని, మల్టీ లెవల్ పార్కింగ్ యాప్" ను తీసుకురావాలని నిర?యించారు. అనంతరం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలను పునః ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర?న్, మాట్లాడుతూ వాటర్ బోర్డు, విద్యుత్ ఇతర స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. క్షేత్ర స్థాయి అధికారులకు అధికారాలను, బడ్జెట్ను బదిలీ చేస్తామని, దీనివల్ల క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. ప్రతి నెలా క్షేత్రస్థాయి సందర్శనల ద్వారా 80% సమస్యలను పరిష్కరించవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమస్యలను స్వల్పకాలిక (15 రోజులు), మధ్యకాలిక (1-3 నెలలు), దీరకాలిక (3 నెలల పైబడి) అని వర్గీకరించి పరిష్కరిస్తామన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని, పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచడానికి "మల్టీ లెవల్ పార్కింగ్ యాప్ ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాయని వెల్లడించారు. ఈ యాప్ ద్వారా వాహనదారులు తమకు సమీపంలో ఉన్న పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించే అవకాశం కలుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలను క్షుణ?ంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపుతామని, ఫుట్పాత్లపై ఉన్న ఆక్రమణలను తొలగించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ డి. జోయల్ డెవిస్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను వివరిస్తూ, వాటి పరిష్కారం కోసం పలు సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ,వాహనదారులకు అంతరాయం కలగకుండా బస్టాపులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్న బస్టాండ్లను రోడ్డు వెడల్పు ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు మార్చడం ద్వారా సమస్యను తగ్గించవచ్చునన్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రోడ్లపైనే నిర్మించిన సులాబ్ కాంప్లెక్సుల వల్ల ట్రాఫిక్ కు ఆటంకం కలుగుతోంది. వీటిని గుర్తించి అనువైన ఇతర ప్రదేశాలకు తరలించాలన్నారు. పాద చారులు నేరుగా రోడ్లపై నుండి దాటడం వల్ల ట్రాఫిక్ వేగం తగ్గుతోంది. కావున, అవసరమైన చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జులను నిర్మిస్తే వాహనాల రాకపోకలు సులువుగా సాగుతాయన్నారు. ఇటీవల వర్షాకాలంలో మలక్పేట వంటి వాటర్ లాగింగ్ (నీరు నిలిచే) పాయింట్ల వద్ద చేపట్టిన 'రోబోటిక్ క్లీనింగ్' మంచి ఫలితాలను ఇచ్చింది. ఇదే విధానాన్ని నగరం అంతటా అమలు చేస్తే మేలవుతుందన్నారు. పురాణాపూల్, బహదూరాపురా, ఎం.జె. మార్కెట్, మాసాబ్ ట్యాంక్, బేగంపేట వంటి ప్రదేశాలలో రోడ్డు మధ్యలో రేలింగ్ లేకపోవడం వల్ల పాదచారులు, వాహనదారులు విచ్చలవిడిగా రోడ్డు దాటుతున్నారు. ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఈ ప్రాంతాల్లో రేలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఉస్మానియా ఆసుపత్రి తో పాటు నగరంలోని ఇతర స్థలాలలో ఆటోలను విచ్చలవిడిగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక స్థలాలను ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరినారు. సైబరాబాద్ జాయింట్ సీపీ గజరావు భూపాల్ మాట్లాడుతూ రోడ్డు తవ్వకాలు జరిపినప్పుడు ప్యాచ్ వర్క్ ఆలస్యం కాకుండా ఉండేందుకు, తవ్వకం మరియు మరమ్మతు పనులను ఒకే కాంట్రాక్టరుకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూహైదరాబాదు నగరములోని "సెవరేజ్ "డ్రైనేజ్ లను ఇంకా అభివ ృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినాము అని తెలిపారు. అన్ని శాఖలు కలిసి పనిచేసినప్పుడే ట్రాఫిక్ పాదచారుల సమస్యలు తీరుతాయని, తమ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు."ముఖ్యంగా పట్టణ నివాసితులు స్వీయ స్వఛతేను పాటించాలని, చెత్త, ప్లాస్టిక్ వస్తువులు, ముఖ్యంగా పాలిథిన్ కవర్లు డ్రైనేజిలో వేయడం మానుకోవాలని ప్రజలందరు కూడా హైదరాబాదు పట్టణ శుభ్రతపై ద ృష్టి సారించాలని వక్తలందరు ముక్తకంఠంతో కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ట్రాఫిక్ డీసీపీలు హెచ్.ఎం.డి ఎ, జిసిఐ, కంటోన్ మెంట్, హైడ్రా, వాటర్ వర్క్స్ ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు...!!

**రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని డిసెంబర్ 18 (పీపుల్స్ న్యూస్):** ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు.రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు."రాజీయే రాజమార్గం" చిన్న చిన్న తగాదాల కారణంగా



కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వ ృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు:

- ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం.
- లోక్ అదాలత్లో జరిగిన రాజీ లిచట్టపరంగా తుది తీర్పు గా పరిగణించబడుతుంది.
- ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది.

"ప్రజలు, పోలీస్లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు," అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# రామగుండంలో మాటల అభివృద్ధేనా...?

**కాగితాలపై అభివృద్ధి -- గుంతల మధ్య ప్రజల జీవితం...**
**అవసరం లేని చోట్ల రోడ్ల తవ్వకం ప్రజాధనం వృథా సుమలత రాజు ఫైర్...**
**కోట్ల అభివృద్ధి మాటలు డివిజన్లో మరియు మార్కండేయ కాలనీలో రోడ్ల అధ్వాన్న స్థితి...**
**రామగుండం అభివృద్ధిపై మాజీ కార్పొరేటర్ సుమలత రాజు...**









**గోదావరిఖని డిసెంబర్ 18 (పీపుల్స్ న్యూస్):** పాలకవర్గం కాలం ముగిసిన నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూపాయి బిళ్ళ రామగుండానికి ఇవ్వని పరిస్థితి..రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని మార్కండేయ కాలనీ ప్రధాన రహదారి, క ృష?ని టెంపుల్ రహదారి, 25వ మరియు 26వ డివిజన్లకు సంబంధించిన ప్రధాన రహదారులు పూర్తిగా అధ్వానంగా మారాయని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. నగరంలో అభివ ృద్ధి జరుగుతోందని పాలకులు పదేపదే మీడియా ముందుకు వచ్చి గొప్పలు చెబుతున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.మొదట 50 కోట్ల రూపాయల అభివ ృద్ధి అంటూ చెప్పిన పాలకులు, ఈరోజు వెయ్యి కోట్ల రూపాయలతో అభివ ృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. కాగితాలపై మాత్రమే అభివ ృద్ధి చూపిస్తూ, ప్రజలకు మాత్రం కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించ లేక పోతున్నారని విమర్శించారు. ముఖ్యంగా మార్కండేయ కాలనీతో పాటు పరిసర డివిజన్లలో ప్రధాన రహదారుల పరిస్థితి చూస్తే రామగుండం అభివ ృద్ధి స్థాయి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని ఆమె వ్యాఖ్యానించారు.ఈ ప్రాంతంలో ఉన్న సంబంధిత అధికారులు కూడా ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సుమలత రాజు ఆరోపించారు. గత పాలక వర్గంలో తాము తీర్మానం చేసిన టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద రెండు జీవో కాపీల ద్వారా మొదటి విడతగా 50 కోట్ల రూపాయలు, రెండో విడతగా మరో 50 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. దాదాపు 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినప్పటికీ, ఈ రోజు వరకు అవి పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేని చేతగాని వ్యవస్థకు ఇదే నిదర్శనమని అన్నారు.కొంతమేర అభివ ృద్ధి చేస్తున్నామంటూ అవసరం లేని చోట్ల సీసీ రోడ్లను పగలగొట్టి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో ఇప్పటికే ఉన్న రోడ్లపైనే కొత్త రోడ్లు వేస్తూ ప్రజాధనాన్ని వ ృథా చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. వాస్తవంగా అవసరం ఉన్న ప్రాంతాలను పక్కనపెట్టి, ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్న తీరు ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రస్తుతం మార్కండేయ కాలనీ ప్రధాన రహదారి పరిస్థితి చూస్తే, ఈ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణగా కనిపిస్తోందని పేర్కొన్నారు.గత పాలకవర్గంలో తీర్మానం చేసిన టియుఎఫ్ఐడీసీ నిధులు, అలాగే స్టాంప్ డ్యూటీ ద్వారా వచ్చిన డబ్బుల ద్వారానే ఇప్పటివరకు కొంత అభివ ృద్ధి జరుగుతోందని, కొత్తగా చెప్పుకుంటున్న వెయ్యి కోట్ల అభివ ృద్ధి మాటలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని సుమలత రాజు విమర్శించారు.రామగుండం ప్రజలు మాటల అభివ ృద్ధి కాదు, నిజమైన అభివ ృద్ధి కోరుకుంటున్నారని, ఇప్పటికైనా పాలకులు మరియు అధికారులు మేల్కొని ప్రజల సమస్యలపై ద ృష్టి పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే బీ.ఆర్. ఎస్ పార్టీ లో ఉన్నారా?కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారా..?





**బీఆర్ఎస్ లో ఉంటే బీ.ఆర్.ఎస్ భవన్ లో జరిగే సమావేశానికి పార్టీ కండువా కప్పు కొని హాజరు కావాలి**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే బీ.ఆర్. ఎస్ పార్టీ లో ఉన్నారా?కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారా? బీ.ఆర్.ఎస్ పార్టీ లోనే ఉంటే 21వ తేదీన కె.సి.ఆర్ అధ్యక్షతన బీ. ఆర్.ఎస్ భవన్ లో జరిగే సమావేశానికి బీ.ఆర్ ఎస్ కండువా కప్పు కొని సమావేశానికి హాజరు కావాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు డిమాండ్ చేశారు. బీ.ఆర్ ఎస్ పార్టీ సమావేశనికి మీరు హాజరు కానీ ఎడల శేరిలింగంపల్లి ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీ లో మీరు వున్నారు అని ఎలా నమ్ముతారన్నారు. ఇప్పటి నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగే బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యక్రమాలకు బీ.ఆర్. ఎస్ కండువా వేసుకొని పాల్గొనాల న్నారు. సర్వే నెంబర్ 307 గాజులరామరం, మీ కుటుంభం పేరు మీద ఉన్న భూమిని కాపాడుకోవడానికి , శంషిగూడ సర్వే నం 57 లోని వివాద ప్రభుత్వ భూమిని పరిష్కరించు కోవడానికి కాంగ్రెస్ పార్టీ లోకి పోయారు అని ప్రజలు అనుకుంటున్నారన్నారు. మీ సహచర కూకట్ పల్లి ఎమ్మెల్యే క ృషా? రావు వారు ఐడిపిఎల్ భూములను అక్రమించాడు అని ఆరోపణలను ఆయన స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ప్రభుత్వానికి విజిలన్స్ కు తన మీద విచారణ జరిపి నిజానిజాలను నిరూపించాలని తన పై తానే లిఖితపూర్వకంగా విచారణ కోరడం జరిగినది. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. శేరిలింగంపల్లి ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయిన మీరు మీ మీద వచ్చిన ఆరోపణలను తప్పుడు సమాచారం అని నిరూపించుకొనుటకు... ఎమ్మెల్యే క ృష? రావు లాగా మీరు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి,కేంద్ర ప్రభుత్వానికి,విజిలెన్స్ కు నీ పై ఆరోపణలను... విచారణ జరపాలని నిజానిజాలను నిరూపించా లని దర్యాపు సంస్థలను కోరి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవా లన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం మీ వివాద భూముల పై విజిలెన్స్ విచారణ ఎందుకు వేయట లేదు అందుకే మీ పై వచ్చిన ఆరోపణలు నిజమే అని ప్రజలు నమ్మే అవకాశం ఉందన్నారు. నియోజవర్గం అభివ ృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా లో మీరు మాట్లాడిన వార్తలను ప్రజాలు విన్నారు,....చూసారు స్పీకర్ కోర్ట్ లో తీర్పు అనుకూలంగా వచ్చిన రాబోయే ఎన్నికలలో శేరిలింగంపల్లి ప్రజలు మీకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చి తగిన బుద్ధి చెబుతారన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తు మీద ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలను అవమానించకుండా... నియోజకవర్గ పరువు తీయకుండా... కాంగ్రెస్ పార్టీ లో చేరలేదని గుండె మీద చేయివేసికొని ప్రజలకు సమాధానం చెప్పాలని.అది నిజమే అని ప్రజలు నమ్మలంటే రేపటి నుండి బీ.ఆర్.ఎస్ పార్టీ కండువా వేసుకొని తిరగాలి అని, లేని యెడల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి శేరిలింగంపల్లి ప్రజల తీర్పు కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామ వెంకట్ రెడ్డి,బొబ్బ నవత రెడ్డి,కలిడింది,రోజా,వాలా హరీష్,రవి యాదవ్,సతీష్ రావు,శ్రీకాంత్ యాదవ్,పరనంది శ్రీకాంత్, సంతోష్ రెడ్డి,మల్లరెడ్డి,సంగా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్,సుబ్బా రాజు,సలీం,ప్రకాష్,ప్రమోద్,వంశీ,అనంతరెడ్డి,శ్రీకాంత్ యాదవ్, నర్సింహ రెడ్డి,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వంశీకి ఊహించని షాక్ మరో కేసు నమోదు



**విజయవాడ, డిసెంబరు18 :** వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై (గురువారం) కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. 2024 జులైలో తనపై వంశీ అండ్ కో దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో సత్యవర్ధన్ తెలి పారు. వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ డిన్నర్‌ను ఘనంగా నిర్వహించనుంది

## మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్





**హైదరాబాద్, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ డిన్నర్‌ను ఘనంగా నిర్వహించనుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న క్రిస్మస్ డిన్నర్ కార్యక్రమానికి సంబంధించి అత్యుత్తమ, వ ృత్తిపరమైన మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ గురువారం ఉన్నతాధికారులు , వివిధ శాఖల అధిపతులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పూర్తి స్థాయి , లోటుపాట్లు లేని ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ డిన్నర్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 25న జరుపుకునే పవిత్ర క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతోందన్నారు. ఈ డిన్నర్ కార్యక్రమానికి సుమారు 10,000 మంది క్రైస్తవులు హాజరుకానున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర, లౌకిక ద ృక్పథాన్ని వివరించిన మంత్రి, ముఖ్యమంత్రి అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తారని, ఆ ఆలోచనకు ప్రతిబింబంగా ఈ క్రిస్మస్ డిన్నర్ కార్యక్రమం శాంతియుతంగా, ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. "క్రైస్తవ సమాజానికి ఇది ఎంతో పవిత్రమైన ఆనందదాయకమైన రోజు. ప్రజలకు చిన్న అసౌకర్యం కూడా కలగకూడదు. అన్ని ఏర్పాట్లు పూర్తిగా వ ృత్తిపరమైన రీతిలో జరగాలి," అని మంత్రి స్పష్టం చేశారు.తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, పారిశుధ్యం, లైటింగ్ , అలంకరణ, కూర్చునే ఏర్పాట్లు, ట్రాఫిక్ మరియు జనసమూహ నియంత్రణ, భద్రత, అగ్నిమాపక భద్రత, ఆహార నాణ్యత, అత్యవసర వైద్య సేవలు వంటి అన్ని అంశాలపై సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఇది మతసామరస్యం, సమగ్రత మరియు ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి %ఐ% కమిషనర్, బి. షఫియుల్లా, తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ %ఐ% ఎండీ, కాంతి వెస్లీ, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ కార్పొరేషన్ ఎండీ, సబిత, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ విధానంపై వైసీపీ ద్వంద వైఖరి : టీడీపీ నాయకుడు పట్టాభి ఆరోపణ




**అమరావతి :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ ( పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) విధానంలో కొనసాగించాలని నాడు పార్లమెంట్ కమిటీలో సంతకాలు చేసిన వైసీపీ సభ్యులు నేడు వ్యతిరేకిస్తున్నారని టీడీపీ నాయకుడు పట్టాభిరామ్ మండిపడ్డారు. గురువారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీపీపీ విధానానికి మద్దతు తెలుపుతూ కమిటీలో పలు జాతీయ పార్టీలతో పాటు వైసీపీ సభ్యులు గురుమూర్తి కూడా విషయాన్ని ఆయన స్క్రీన్‌లో ప్రదర్శించారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట లేనప్పుడు మరో మాట మాట్లాడడం జగన్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి సుమారు 8 వేల కోట్లు మంజూరు చేశారని, దురదృష్టవ శాత్తు ప్రభుత్వం కోల్పోవడంతో ఆ నిధులు కాజేయడానికి అవకాశం లేకపోవడంతో కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పీపీపీ విధానం వల్ల పేద రోగులకు, మెడికల్ విద్యను చదువుకోవాలనే ఆశపడే పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం





**పటాన్ చెరు, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ) :** అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ గ్రామంలో గురువారం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తాగునీటిని వృదాగా పోకుండ కాపాడాలి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ) :** గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్యనగర్లో తాగునీటిని వ ృదాగా పోకుండ కాపాడాలని గంగారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలయ్య నగర్ వాసులు ఇండ్లలో లేకపోతే మంజూర వాటర్ ఆఫ్ చేసి వెళ్ళాలని సూచించారు. ట్యాప్లను ఆఫ్ చేయకపోవడంతో మొత్తం వేస్ట్ అవుతున్నాయి దయచేసి అందరూ అర్థం చేసుకొని నీటిని సేవ్ చేయాలన్నారు. మీకు వీలైన అన్ని పట్టుకొని మిగతావి ట్యాబ్ ఆఫ్ చేసే బాగుంటుందని కోరారు.

## పోగొట్టుకున్న బంగారు మంగళసూత్రం బాధితురాలికి అందజేత





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ):** కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లైన్లో వెంకటరమణ అనే వ్యక్తికి ఐదు తులాల మంగళసూత్రం ఈ నెల 16న రాత్రి 8 గంటల సమయంలో దొరికింది. దీంతో అతను బాధ్యతగా తీసుకొచ్చి జీడిమెట్ల పోలీసులకు అందించారు. ఎవరు కూడా బంగారు మంగళ సూత్రం పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయకపోవడంతో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ కు చెందిన గుండా హారిక గురువారం జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించారు. దీంతో సీఐ గడ్డం మల్లేష్ విచారించి ఐదు తులాల బంగారు మంగళ సూత్రాన్ని గుండ హారికకు అందజేశారు.

## నేడు రామోజీ ఫిల్మ్ సిటీని సందర్శించనున్న రాష్ట్ర పతి, ఉప రాష్ట్రపతి

**రాచకొండ, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 18, (పీపుల్స్ న్యూస్ ):** ఈ నెల 19, 20 తేదీలలో అబ్దుల్లాపూర్ మెట్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీని భారత రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి లు సందర్శించనున్నారని రాచకొండ సిపి సుధీర్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రదేశాన్ని సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద నో-ఫ్లై / నో-డ్రోన్ జోన్‌ను ప్రకటించామన్నారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం, రాచకొండ కమిషనరేట్ యొక్క నోటిఫైడ్ లిమిట్స్ ఏరియాలో డ్రోన్లు, యుఏవిలు, రిమోట్లీ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్,పారాగ్లైడర్లు, బెలూన్లు,మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ మరే ఇతర ఎగిరే వైమానిక వస్తువులను ఎగరవేయడం నిషేధించడం జరిగిందన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సందర్శన ఉన్నందున భద్రతను దృష్టిలో ఉంచుకుని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి ఆ ప్రదేశాన్ని సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద నో ఫ్లై, నో డ్రోన్ ఫ్లై ఏరియా గా ప్రకటించడం జరిగిందని తెలిపారు.

# జోగి రమేష్ బ్రదర్స్‌కు దక్కని ఊరట



**అమరావతి, డిసెంబర్ 18:** నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్, ప్రదీప్ దాస్ కళ్యాణ్, రవి , శ్రీనివాస్ తిరుమలశెట్టి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావుతోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్లపై ఈ రోజు విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు.అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

# ఆ రెండు కార్యాలయాలను అక్కడే ఉంటాయి, తరలించం ఏపీ హైకోర్టుకు చెప్పిన ప్రభుత్వం





**అమరావతి:** ఏపీ ప్రభుత్వం లోకాయుక్త, ఏపీ మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్‌సీ) కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం తరఫున స్పెషల్ లాయర్ (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి హైకోర్టుకు తెలిపారు. అయితే ఈ కార్యాలయాల తరలింపుపై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హైకోర్టు స్పందించింది. హెచ్ఆర్‌సీ, లోకాయుక్త వంటి సంస్థల ఏర్పాటు అనేది ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో భాగమని, కాబట్టి వాటిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడానికి కొన్ని పరిమితులు ఉంటాయని ధర్మాసనం పేర్కొంది. ఈ కార్యాలయాలను ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ విధానానికి సంబంధించిన విష యం అని కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసు విచారణలో భాగం గా, 2021లో ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ ప్రతి కోర్టు రికార్డుల్లోకి చేరలేదు. ఈ లోపం కారణంగా, కేసు విచారణను తదుపరి తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరం జన్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది.2021లో డాక్టర్ మద్దిపాటి శైలజ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ (ఏపీసీఎల్ఏ) సంయుక్త కార్యదర్శి ఏకేఎస్ మల్లేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర విభజన చట్టానికి విరుద్ధంగా లోకాయుక్త, హెచ్ఆర్‌సీ కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు లోకా యుక్త, హెచ్ఆర్‌సీ కార్యాలయాలను తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారని, ఇందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని పిటిషనర్ల తరఫు వినిపించారు. అయితే, ఆ ప్రయత్నాన్ని విరమించి, కర్నూలు లో ఈ నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలుకు వెళ్లడం చాలా కష్టమని, అందు వల్ల న్యాయ స్థానాలు, ట్రిబ్యునళ్లు, న్యాయ సంబంధ సంస్థలన్నీ రాజధాని అమరావతిలోని జస్టిస్ సిటీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని న్యాయవాది ప్రస్తావిస్తూ వాదించారు. రాష్ట్ర విభజన చట్టంలోని నిబంధనలకు ఇది విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ కొనసాగు తుంది. మరోసారి ఏపీ హైకోర్టులో ఈ పిటిషన్ విచారణకు రాగా ప్రభుత్వం కార్యాలయాల తరలింపుపై క్లారిటీ ఇచ్చింది.

# జీ రామ్‌జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'జీ రామ్‌జీ' పేరుతో తీసుకు వచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్షణ సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభలో గందరగోళం.కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతుందని చెప్పుకొచ్చారాయన. %వీ+చీ=జు+ూ% అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అనంతరం సభను వాయిదా వేశారు.సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని



వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు ప్రియాంక.కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పైకి విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మా పోటీ దుష్టశక్తి 'డీఎంకే'తోనే

**కరూర్ :** తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, అగ్ర నటుడు దళపతి విజయ్ సంచలన కామెంట్స్ చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ డీఎంకేపై తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. డీఎంకేను దృష్టశక్తిగా అభివర్ణించారు. తన పార్టీ టీవీకేను పవిత్ర శక్తిగా చెప్పుకొచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజమైన పోటీ పవిత్ర శక్తి – దుష్టశక్తి మధ్యనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.గురువారం ఈరోడ్‌లో నిర్వహించిన టీవీకే బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దివంగత ఏఐఏడీఎంకే నేతలు ఎం.జి. రామచంద్రన్ (ఎంజీఆర్), జయలలితలు డీఎంకేను తరచూ దుష్టశక్తిగా పిలిచేవారని ఆయన గుర్తు చేశారు. అదే సంప్రదాయాన్ని తాము కూడా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్టాలిన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విజయ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపించారు. రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.




సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీ తర్వాత విజయ్ నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే కావడం గమనార్హం. ఆ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో, ఆ తర్వాత ఆయన కాంచీపురంలో పరిమిత సంఖ్యలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అలాగే పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఒక సభను నిర్వహించారు. అయితే తమిళనాడులో మాత్రం కరూర్ ఘటన తర్వాత నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే ప్రజల మద్దతుతో ఆ ప్రయత్నాలు విఫలమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. దివంగత సీఎంలు సీఎన్ అన్నాదురై, ఎంజీఆర్?లు తమిళ ప్రజలందరికీ స్ఫూర్తి అని, వారు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని విజయ్ స్పష్టం చేశారు. తమ రాజకీయ ప్రసంగాల్లో వారి పేర్లు ప్రస్తావించడంపై ఎవరికీ అభ్యంతరం చెప్పే హక్కు లేదని ఆయన నొక్కి చెప్పారు.

## ఇక ఆ మూడు అంశాలపై మా సంస్థ దృష్టి

# ఇండిగో సంక్షోభం ముగిసిన వేళ సీఈఓ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:**ఇండిగో సంక్షోభం ముగిసిన అనంతరం ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్వీసులు పునరుద్ధణ తర్వాత ఇండిగోను పునర్నిర్మించడంపైనే దృష్టి సారించామని అన్నారు. ఇండిగో దృష్టి ఇప్పుడు మూడు అంశాలపై ఉంద న్నారు. ఇటీవలే ఇండిగోకు చెందిన వేలాది విమానాలను రద్దు కావడం, విమానాశ్రయాలలో లక్షలాది మంది ప్రయాణికు లకు ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభ సమయంలో తనకు అండగా నిలిచిన సిబ్బందికి ఆ సంస్థ సీఈఓ ధన్యవాదా లు తెలియజేశారు. ఇండిగో ఉద్యోగులను ఉద్దేశిస్తూ ఓ వీడియో ను రిలీజ్ చేశారు.'ఏవియేషన్ కన్సల్టింగ్ నిపుణుడి నియామకం'"కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత విమానయాన సంస్థ ఇండిగోకు పునర్నిర్మించడంపైనే దృష్టి సారించాం. ఇటీవలి విమాన సర్వీసుల భారీ అంతరాయాలకు మూల కారణాన్ని విశ్లేషించేందుకు ఇండిగో బోర్డు ఒక విమానయాన నిపుణుడిని నియమించింది. డిసెంబర్ 9న నేను ఇండిగో కార్యకలాపాల స్థిరీకరణ గురించి తెలియజేశాను. ఇప్పుడు (గురువారం) మేము మా సంస్థకు చెందిన 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించాం. ప్రస్తుతం మేము మూడు విషయాలపై దృష్టి సారిస్తున్నాం. స్థిరత్వం, మూల కారణాల విశ్లేషణ, విమానయాన సంస్థను పునర్నిర్మించడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నాం" అని పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు."నేను, నాయకత్వ బృందంతో కలిసి ఇండిగో ఉద్యోగులను కలుస్తాను. అంతరాయాల సమయంలో వారు ఎదుర్కొన్న సవాళ్లను తెలుసుకుంటాను.



ఎయిర్ లైన్స్ ఒక సవాలుతో కూడిన కాలం తర్వాత బలంగా ఉద్భవించింది. మళ్లీ సర్వీసులు ప్రారంభమయ్యాయి. ఇటీవలి ఇండిగో సంక్షోభం సమయంలో ఐక్యంగా ఉన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు. ప్రియమైన ఇండిగో సహోద్యోగులారా గత రెండు వారాలు మనందరికీ చాలా సవాల్?గా మారాయి. ఆ సమయంలో మద్దతుగా ఉన్న పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, విమానాశ్రయ సిబ్బంది, కంట్రోల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ బృందాలకు ధన్యవాదాలు. ఇండిగో సంక్షోభం నుంచి త్వరగా బయటపడి తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించింది. ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలి. వారు తమ బాధ్యతలపై దృష్టి సారించాలి. సంక్షోభానికి సంబంధించి వస్తున్న ఊహాగానాలకు దూరంగా ఉండాలి. అంతరాయాల సమయంలో ఉద్యోగులు ఎదుర్కొన్న సవాళ్లు, ఇబ్బందుల గురించి తెలుసుకునేందుకు నాతో సహా నాయకత్వ బృందం పనిచేస్తోంది" అని పీటర్ వెల్లడించారు.ఇండిగో ప్రయాణాన్ని గుర్తు చేసుకున్న సీఈఓఅలాగే ఇండిగో 19 సంవత్సరాల ప్రయాణాన్ని సైతం పీటర్ ఎల్బర్స్ గుర్తుచేసుకున్నారు. "2006లో అంటే 19 ఏళ్ల క్రితం ఒక విమానంతో ఇండిగో ప్రయాణం ప్రారంభమైంది. ఇప్పుడు ఇండిగో సిబ్బంది ఏకంగా 65,000 మంది. ఈ 19 ఏళ్లలో 850 మిలియన్లకు పైగా కస్టమర్లు ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో ఆ విధంగానే భారత్ లో సేవలు అందిస్తున్నాం. ఇండిగో విశ్వసనీయత, నమ్మకం, క్రమశిక్షణ, కస్టమర్ల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని దేశానికి సేవ చేస్తూనే ఉంటుంది." అని పీటర్ స్పష్టం చేశారు.మరోవైపు, విమానాల రద్దు, ప్రయాణీకుల ఇబ్బందులపై ఇండిగోపై దాఖలు చేసిన కొత్త ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్ )ను దిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ లో లేవనెత్తిన సమస్యలు కోర్టు ముందు పెండింగ్ లో ఉన్న రిట్ పిటిషన్ లో ఇప్పటికే పరిశీలనలో ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు దిల్లీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.ఇండిగో సంక్షోభండిసెంబరు 2 నుంచి దేశవ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. అనేక రోజుల పాటు ఈ సంక్షోభం ఉంది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో ఇబ్బంది పడ్డారు. అలాగే చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇదే అంశం పార్లమెంట్ ను సైతం కుదిపేసింది. దీంతో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరణ ఇచ్చారు.

# అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రి శాఖ తొలగింపు

**ముంబై:** అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రిని పదవి నుంచి తొలగించారు. అయితే సీఎంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఏ పదవీ లేని మంత్రిగా కేబినెట్‌లో ఆయన ఉన్నారు. బీజేపీ పాలిత మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మొబైల్ ఫోన్‌లో రమ్మీ ఆడుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్ వర్గం) క్రీడా మంత్రి మాణిక్‌రావు కోకాటే పట్టుబడ్డారు. ఆయనపై చర్యలు తీసుకుంటామని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ నాడు హెచ్చరించారు. అయితే మహాయుతి కూటమి ప్రభుత్వంలో ఒత్తిడి వల్ల మిన్నకుండిపోయారు.కాగా, 1995 గృహనిర్మాణ కుంభకోణం కేసులో మంత్రి మాణిక్‌రావు కోకాటే, ఆయన సోదరుడ్ని ముంబై కోర్టు దోషిగా నిర్ధారించింది. రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును బాంబే హైకోర్టులో ఆయన సవాల్ చేశారు. అయితే శుక్రవారం విచారణ జరుపుతామని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో బుధవారం మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు ముంబై ఆసుపత్రిలో



చేరారు.మరోవైపు మాణిక్‌రావు కోకాటే కోర్టు వ్యవహారంపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కూటమి ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌తో చర్చించారు. గతంలో షిండే వర్గం మంత్రులపై ఆరోపణలు, కోర్టు కేసుల్లో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఫడ్నవీస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మాణిక్‌రావు కోకాటేను క్రీడా మంత్రిత్వ బాధ్యతల నుంచి గురువారం తొలగించారు. ఎమ్మెల్యే అనర్హత అంశం ఇంకా తేలకపోవడంతో ఆయన రాజీనామాను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో ఏ పదవి లేని మంత్రిగా కేబినెట్‌లో ఆయన ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ ముగ్గురు మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీ ప్రాంతం పరిధిలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్‌కు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మ ృతి చెందినట్టు సమాచారం. అయితే, మ ృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది .ఉదయం నుంచే ఆ ప్రాంతంలో అప్పుడప్పుడూ కాల్పులు శబ్దాలు వినిపించాయి. దీంతో, అధికారులు హైఅలర్ట్‌లో ఉన్నారు. ఇక తాజా ఎన్‌కౌంటర్ తరువాత పోలీసులు ఆ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఆ ప్రాంతంలో నక్సల్స్ ఏరివేత చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. అక్కడ నక్సల్స్ కదలికలు ఉన్నాయన్న సమాచారంతో తొలుత భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇంతలో నక్సలైట్స్ కాల్పులకు దిగడంతో భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులకు దిగారు. ఈ ఘటనలో కొందరు మావోయిస్టులు మరణించినా గాయపడ్డ వారు అడవిలోకి పారిపోయినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు, అదనపు భద్రతా దళాలు కూడా రంగంలోకి దిగాయి. ఆ ప్రాంతం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి పోలీసులు పూర్తిస్థాయి ప్రకటన ఇంకా చేయాల్సి ఉంది. ఏరివేత చర్యలు మొత్తం పూర్తయ్యాక భద్రతా దళాలు.. మ ృతుల వివరాలు వెల్లడిస్తాయని సమాచారం. ప్రస్తుతం గొల్లపల్లి అటవీ ప్రాంతంలో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి. జిల్లా యంత్రాంగా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది.

# ప్రతిపక్ష నేత ఆగ్రహం రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఉందా

**బళ్లారి(బెంగళూరు):** జైల్లో ఉండే దొంగలకు, తీవ్రవాదులకు బయటినుంచి వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు అందుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకరంగా మారింది. బయట నాలుగు హత్యలు చేసి జైలుకు వెళ్లిన సీనా, అనేక నేరాలపై జైలుకెళ్లిన వారికి అక్కడే అన్నీ అందుతున్నాయని విధానసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ మండిపడ్డారు. బెళగావిలో జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో బుధవారం ప్రత్యేక అంశంపై చర్చ సమయంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఉన్న పోలీసులు కొందరు దొంగలు, ఖూనీ కోర్లతో కలిసి నేరాలను ప్రోత్సహిస్తున్నారని అశోక్ ఆరోపించారు. జైలులో ఉంటూనే తీవ్రవాదులు, వివిధ హత్యకేసుల్లో శిక్ష అనుభవిస్తున్నవారు బయట నేరాలు చేయిస్తున్నారన్నారు. జైల్లోనే బర్త్‌డేలు చేసుకుని కేక్ కట్‌చేయడం, గంజాయి తాగడం ఇలా అనేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు ఉదాహరణగా సభలో ఆయన పెన్‌డ్రైవ్‌ను సాక్ష్యంగా చూపారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఉందా.. చచ్చిందా అని ఆయన సభలో హోం మంత్రి పరమేశ్వర్‌ను ప్రశ్నించారు. దీనికి హోం మంత్రి సమాధానమిస్తూ.. ప్రతిపక్ష నాయకుడు చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. కానీ వాస్తవాలు ఉంటే పరిశీలించి నేరాలకు పాల్పడే పోలీసులపై క్రమశిక్షణ తీసుకుంటామన్నారు.




# బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూసివేత

**బంగ్లాదేశ్ :** పొరుగుదేశమైన బంగ్లాదేశ్ లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూతపడ్డాయి. రాజ్‌షాహి , ఖుల్నా లోని వీసా కేంద్రాలను భారత్ మూసేసింది. రాజధాని ఢాకాలోని వీసా కేంద్రాన్ని ఇప్పటికే భారత్ మూసివేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ నాయకులు, అసాంఘిక శక్తుల నుంచి బెదిరింపుల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా వీసా కేంద్రాలను భారత్ మూసివేసింది. 'భద్రతా పరిస్థితుల దృష్ట్యా రాజ్‌షాహి, ఖుల్నాలోని వీసా కేంద్రాలను మూసివేస్తున్నాం. వీసా దరఖాస్తు కోసం ఈరోజు బుక్ అయిన అపాయింట్‌మెంట్ స్లాట్‌లను మరో తేదీకి మారుస్తాం' అని భారత్ ప్రకటించింది.మరోవైపు ఢాకాలోని జమున ఫ్యూచర్ పార్క్‌లో భారత వీసా అప్లికేషన్ సెంటర్ భారత్ బుధవారం మూసివేసిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు కొరవడ్డాయి. ఆ దేశంలో రోజురోజుకు సురక్షిత వాతావరణం తగ్గిపోతుండడాన్ని సీరియస్‌గా తీసుకున్న విదేశీ మంత్రిత్వ శాఖ భారత్‌లోని బంగ్లా దౌత్యాధికారికి ఉదయం సమన్లు జారీ చేసింది. ఆ కొద్దిసేపటికే ఢాకా వీసా అప్లికేషన్ సెంటర్లో సేవలకు మంగళం పాడింది. ఇప్పుడు తాజాగా మరో రెండు వీసా సెంటర్ల సేవలను నిలిపివేసింది.





# 10 నెలల్లో 8 యుద్ధాలు ఆపా

**అమెరికా:** తాను ఎనిమిది యుద్ధాలు ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి చాటింపు వేసుకున్నారు. ఇందుకు టారిఫ్‌లే కారణమని పేర్కొన్నారు. ఆంగ్లభాషలో 'టారిఫ్' అనే పదం తనకు చాలా ఇష్టమైన పదం అని ట్రంప్ పునరుద్ఘాటించారు.'పది నెలల్లో ఎనిమిది యుద్ధాలను ఆపాను . ఇరాన్ అణు ముప్పును నాశనం చేశాను. గాజాలో యుద్ధాన్ని ఆపి.. మూడు వేల సంవత్సరాల్లో పశ్చిమాసియాలో తొలిసారి శాంతిని నెలకొల్పా. ఎంతోమంది బందీలను విడుదల చేయించాను' అని ట్రంప్ తెలిపారు. అదేవిధంగా సుంకాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. అమెరికాలో 18 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించగలిగామని ఈ సందర్భంగా తెలిపారు. ఇదంతా సుంకాల కారణంగానే సాధ్యమైందన్నారు.ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ప్రతి సైనికుడికి ట్రంప్ 1,776 డాలర్ల నగదు బహుమతి ప్రకటించారు. 1.45 మిలియ న్లకు పైగా సైనికులు క్రిస్మస్ కానుగా ఒక్కొక్కరు 1,776 డాలర్ల నగదు అందుకుంటారని తెలిపారు. ఇది వారి సేవ, త్యాగానికి గుర్తింపుగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సుంకాల కారణంగా ఎవరూ ఊహించనంత డబ్బు సంపాదించినట్లు చెప్పారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు సాయపడిందని ట్రంప్ వివరించారు.



# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా



కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేక మైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

## పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

**పసుపు బియ్యంపై ప్రమాణాలు**

**ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు**

**టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు**

**హైదరాబాద్,డిసెంబర్18:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌంటింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. బైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. చివరి రోజు బీఆర్ఎస్ బలపరిచిన రమావత్ శ్రీకాంత్ సైతం విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా, మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. మూడో విడతతో మూడు ఓట్ల అధిక్యంతో శ్రీకాంత్ గెలిచాడు. అదృష్టం వరించిన అభ్యర్థులు నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బెల్గాం తండా సర్పంచ్‌గా జాదవ్ గోకుల్‌దాస్ టాస్ ద్వారా ఎన్నికయ్యాడు. బెల్గాం తండా జీపీలో అనిల్, జాదవ్ గోకుల్‌కు 192 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా అదృష్టం గోకుల్‌ను వరించింది. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని కంఠం గ్రామంలో టాస్ ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజ్గిరి సాయినాథ్ గెలుపొందారు. ఇబ్రహీంపేట్ జీపీ, బోర్లం క్యాంపు తండాలో ఇద్దరు వార్డు సభ్యులను టాస్ ద్వారా నిర్ణయించారు.




## రీకౌంటింగ్‌లోనూ ఒక్క ఓటుతో విజయం

**రంగాపూర్‌లో విజయం సాధించిన గంట రమేశ్**

**పెద్దపల్లి,డిసెంబర్18:** ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది. ఒక్క ఓటు ఎందరినో గెలిపిస్తుంది అంటుంటారు. సామాన్యుడికి ఓటు వజ్రాయుదం అన్నట్లు.. ఓటుతోనే ఏదైనా సాధించవచ్చని అన్నట్లు.. తలరాతలనే తారుమారు చేసేలా మారింది ఓటు. పెద్దపల్లి మండలం రంగాపూర్ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అదే ఆవిష్కృతమైంది.మూడో విడుత ఎన్నికల సందర్భంగా రంగాపూర్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థులుగా గంట రమేష్, కలబోయిన నరేందర్, ఈర్ల భువన్ తేజ్ పోటీ చేశారు. అయితే ఈ నెల 5న నామినేషన్లతో ప్రారంభమైన ఎన్నికల తంతు బుధవారం జరిగిన ఎన్నికలతో ముగిసింది.ఇక్కడ ఒకే పార్టీలో ఒకే నాయకునికింద ప్రధాన అనుచరులుగా చలామణి అయినవారు ఇప్పుడు ప్రత్యర్థులుగా మారి ఎన్నికల్లో తలపడ్డారు. అయితే హోరాహోరీగా జరిగిన ఎన్నికల ప్రచారంతో టగ్ ఆఫ్ వార్ లా కొనసాగింది. ఈ క్రమంలో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీలోనే పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావుకు ప్రదాన అనుచరులుగా ఉన్న ఇద్దరు నాయకులు ఆ గ్రామానికి మాజీ ప్రజాప్రతినిధులే కావడం విశేషం. అందులో ఒకరు గంట రమేష్ కాగా మరొకరు కలబోయిన మహేందర్ తమ్ముడు నరేందర్. వీరిద్దరు కూడా అదే గ్రామానికి ఒకే పార్టీ నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులుగా రంగంలో దిగారు, గత వారం రోజులుగా హోరాహోరీ జరిగిన ప్రచారంలో పోలింగ్ జరిగింది. గంట రమేష్ బ్యాట్ గుర్తుకు 886 ఓట్లు , ప్రత్యర్థి కలబోయిన నరేందర్‌కు 884ఓట్లు వచ్చాయి. అలాగే మరో అభ్యర్థి ఈర్ల



భువనతేజకు 5 ఓట్లు పోలవగా, ఒక ఓటు నోటాకు పడింది. పోలైన ఓట్లలో 15ఓట్లు చెల్లకుండా పోయాయి. కెవలం రెండు ఓట్లతో గంట రమేష్ గెలువడం ఇరువర్గాలను ఆందోళనకు గురి చేసింది. పోలైన 15 ఓట్లు చెల్లనివిగాపోవడంతో అవి మాకు సంబంధించినవే అయి ఉండవచ్చని బావించిన ప్రత్యర్థి వర్గంతో పాటు అభ్యర్థి కూడా రీకౌంటింగ్ చేయాలనిపట్టు బట్టడడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పోలైన ఓట్లకు రీ కౌంటింగ్ జరిపారు. రీ కౌంటింగ్ అనంతరం గంట రమేష్‌కు ఒక ఓటు తగ్గి 885, కలబోయిన నరేందర్‌కు 884 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ తర్వాత ఒక ఓటు తగ్గిపోయి ఒకే ఒక్క ఓటుతో గంట రమేష్ తన సమీప ప్రత్యర్థి కలబోయిన నరేందర్‌పై విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఒక్క ఓటు ఇద్దరు అభ్యర్థులకు, వారి అనుచరగణానికీ గంటపాటు చెమటలు కక్కించింది.

## వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు

**విజయవాడ,డిసెంబరు18:** వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై గురువారం కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు.



## విజయోత్సవాలకు అనుమతి లేదు

**• ఎన్నికల కోడ్ ఇంకా అమల్లోనే ఉంది: జిల్లా కలెక్టర్ హన్మంతరావు**

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 18:** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎవరూ వియోత్సవ ర్యాలీలు జరుపుకోవద్దని కలెక్టర్ హన్మంతరావు ముందే ఆదేశించారు. అన్ని దశల్లో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాం. ఎన్నికల సంఘం నుంచి మార్గదర్శకాలు వచ్చే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. విజేతలు విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు జరుపుకోవద్దు. నియమ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. యాదాద్రి జిల్లాలో మూడో విడతలో 92.56 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం1,59,289 మంది ఓటర్లు ఉండగా, 1,47,432 ఓట్లు పోలయ్యా యి. 92.79 శాతంగా ఉన్న 73,640 మంది పురుషు లు, 92.33 శాతంగా ఉన్న 73,792 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు నిర్వహించిన ఆరు మండలాల్లోనూ 90 శాతానికి పైగా రికార్డు స్థాయిలో ఓటింగ్ శాతం నమోదైంది. అత్యధికంగా చౌటుప్పల్ మండలంలో 94.25 శాతం మంది ఓటేశారు. ఆ తర్వాత గుండాలలో 92.83, సంస్థాన్ నారాయణపురంలో 92.44 శాతం, మోటకొండూరులో 92.28, అడ్డగూడూరులో 91.29 శాతం, మోత్కూరులో 90.11 శాతం మంది ఓటేశారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించారు.

## ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయభాను శైలజ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.






**ఎన్టీఆర్ జిల్లా :** జగ్గయ్యపేట మార్కెట్ యార్డు కమిటీ నందు వత్సవాయి మండలానికి చెందిన జనసేన పార్టీ వీరమహిళ తుడుము శైలజ ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయభాను శైలజ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంఎస్పి నా సహచర.మిత్రుడు. ఎంఎస్పిజిల్లా అధ్యక్షులు బండారు కదిరిప్ప గారి తండ్రి శ్రీ బండారు రంగప్ప గారు స్వర్గీయులైన వార్త ఎంతో విచారకరం.



**తాడపత్రి;** ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆ భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రీ అశ్వత్థ నారాయణ స్వామి శ్రీ చక్ర భీమ లింగేశ్వర స్వామి వేడుకుంటూ.ప్రార్థిస్తున్నాను అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలు మేరకు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఈరోజు 4గ ,,గంటలకు తన సొంత గ్రామమైన బుక్కరాయసముద్రం మండలం పసులూరు కొత్తపల్లి గ్రామంలో అంతక్రియలు జరుగును కావున అనంతపురం జిల్లాఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ పితరఫున సంఘాల నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను టి ఆదినారాయణ మాదిగ జాతీయ ఎంఆర్పిఎస్ నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్

## ఏపీ: ఐదు జిల్లాలకు ఇంచార్జ్ అధికారుల నియామకం




**శెట్టూరు మండలం డిసెంబర్ 18**(ఏపీ) రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించడంతోపాటు, జిల్లాల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి (ఏపీ) ఐదు జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను జిల్లా ఇన్ చార్జర్లుగా నియమించింది. అధికారిక ఉత్తర్వులు.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. కే .విజయ్ ఆనంద్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తూర్పుగోదావరి జిల్లాకు జి. వీర పాండియన్ కాకినాడ జిల్లాకు ప్రసన్న వెంకటేష్,బాపట్ల కు మల్లికార్జున, శ్రీ సత్య సాయి జిల్లాకు గంధం చంద్రుడు, నంద్యాల జిల్లాకు సి.హెచ్. శ్రీధర్ లను ఇన్చార్జిలుగా నియమించింది. అయితే ఆ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల, శాఖల మధ్య సమన్వయం, ప్రజాసేవలో పనితీరు మెరుగుపడేలా ఈ సీనియర్ ఐఏఎస్ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ప్రభుత్వం సూచించింది.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు,లక్ష్యాలను కచ్చితంగా అమలు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.ఈ నియామకా లతో జిల్లాల పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## సీతానగరం ఏవీ హైస్కూల్లో ఆధ్వర్యంలో చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం




**ఏలూరు జిల్లా :** చింతలపూడి మండలం సీతానగరం ఏవి హై స్కూల్ ఆధ్వర్యంలో చిన్న పిల్లల ఉచిత మెడికల్ క్యాంపు ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సీతనగరం ఏవి హై స్కూల్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల ఉచిత మెడికల్ క్యాంపు కలదు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సురేష్ రామల గారు వస్తున్నారు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు చిన్న పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడమైనది.

## ఏలూరు టిడిపి జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసిన కలరాయన గూడెం కుటమి నాయకులు.



**ఏలూరు జిల్లా :** తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రెసిడెంట్ గా నియమితం అయినా బడేటి రాధకృష్ణ చంటిని మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు కలరాయనగూడెం ముసునూరి రాము ఏలూరు టీడీపీ నాయకులు సాదిక్ గారూ జనసేన పార్టీ మండలం ఉపాధ్యక్షులు పఠాన్ వలి పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్స్ లో పనిచేస్తున్న టీచర్లకు సాంసంగ్ 5జి మొబైల్ ఫోన్స్ పంపిణీ.



**ఏలూరు జిల్లా** :చింతలపూడి శాసనసభ్యులు కార్యాల యంలో శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మరియు కామవరపుకోట క్లస్టర్ పరిధిలో పనిచేయుచున్న 298 మంది టీచర్లకు శాసనసభ్యులు చేతుల మీదుగా 298 సాంసంగ్ 5జి మొబైల్ ఫోన్స్ అందించడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.ఇంకా సమర్థవంతం గా పనిచేసి డిపార్ట్మెంట్కు మరియు నియోజకవర్గానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు, ఇప్పటివరకు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద తొలి ప్రసవానికి రు.5000/- రెండవ ప్రసవం ఆడబిడ్డ అయితే రు.6000/- వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని,మరియు 29 మినీ అంగన్వాడీలకు పదోన్నతి పొందినయని శాసనసభ్యులు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సిడిపిఓలు అంగన్వాడీ సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవా విముక్తికి 65 ఏండ్లు

### (19 డిసెంబర్ "గోవా విముక్తి దినోత్సవం" సందర్భంగా)

1510 నుంచి దాదాపు 451 ఏండ్ల పాటు గోవా ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉండేది. 1947లో భారత్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత కూడా గోవా పోర్చుగీస్ కాలనీగానే కొనసాగింది. స్వతంత్ర భారత ప్రభుత్వం పోర్చుగీస్ పాలకులతో 1950లో దౌత్యపరమైన చర్చలు జరిపినప్పటికీ ఇండియాలో విలీనం చేయడానికి ఇష్టపడని కారణంగా మరో మార్గం లేకపోవడంతో నాటి భారత ప్రభుత్వం తీసుకున్న మిలటరీ, దౌత్య చర్యలతో గోవా స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపు రావడం, 19 డిసెంబర్ 1961 రోజున 36 గంటల "ఆపరేషన్ విజయ్" మిలిటరీ చర్యతో గోవా భూభాగం, సముద్ర తీరం, గగనతలాలను 30,000 మంది భారత ఆర్మీ/నావీ/ఏయిర్‌ఫోర్స్‌కు చెందిన సాయుధ దళాలు ఆక్రమించి విజయవంతంగా గోవా, దయ్యూ, డమన్ ప్రాంతాలను పోర్చుగీస్ పాలన నుంచి విముక్తం చేయడంతో ఆయా ప్రాంతాలకు స్వతంత్రం కల్పించి భారత్‌లో అంతర్భాగంగా విలీనం చేయడం జరిగింది. 1987 తర్వాత కేంద్రకాల్లో ప్రాంతమైన గోవాకు 25వ రాష్ట్రంగా గుర్తించి రాష్ట్ర హెూదా కల్పించారు.

**పర్యాటకుల స్వర్గధామం గోవా తీరప్రాంతాలు:**

పోర్చుగీస్ పాలన నుంచి గోవాను విముక్తం చేయడంలో ఎందరో మహామహులు తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా స్వతంత్రం కోసం శ్రమించారని మరువరాదు. గోవా ప్రజల వైవిధ్యాలు, ఆ ప్రాంత సముద్ర తీరాల అందచందాలు, సాంస్కృతిక వికాసం లాంటివి నేటికీ గోవాను ఒక ప్రత్యేక రాష్ట్రంగా నిలుపుతూ, అసంఖ్యాక జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నది. పశ్చిమ భారత తీరప్రాంతంలో ఉన్న గోవా అందమైన బీచ్‌లు, చర్చిలు, పండుగలు, సాంస్కృతిక వైభవాలు, ఆకర్షణీయమైన వారసత్వ సంపదలకు నెలవుగా గుర్తింపు పొందింది.

**విస్తీర్ణంలో అతి చిన్నది – అందాల విందు అతి పెద్దది:**

జనాభాపరంగా 4వ అతి చిన్న రాష్ట్రంగా, విస్తీర్ణంలో అతి చిన్న రాష్ట్రంగా అవిర్భవించిన గోవా ప్రస్తుత జనాభా 15.8 లక్షలు ఉన్నది. పనాజీ కేంద్రంగా ఏర్పడిన గోవాలో టూరిజం, వ్యవసాయం,మత్స్యపరిశ్రమ, అటవీ ఉత్పత్తులు, మైనింగ్, ఫార్మా పరిశ్రమలకు ప్రసిద్ధి చెంది ప్రతి ఏట అధిక పర్యాటకులను ఆకర్షిస్తున్నది. మహారాష్ట్ర, కర్నాటక సరిహద్దులతో నైరుతి ప్రాంతంలో సముద్ర తీరాన వెలసిన గోవాలో 25 శాతం క్రిస్టియన్లు, 66 శాతం హిందువులు, 8 శాతం ముస్లిమ్‌లతో పాటు స్వల్ప సంఖ్యలో సిక్కులు, భౌద్దులు, జైనులు కూడా ఉన్నారు.

**గోవా – రోమ్ ఆఫ్ ది ఈస్ట్:**

'గోల్డన్ గోవా', 'రోమ్ ఆఫ్ ది ఈస్ట్'గా పేరొందిన బహుభాషల కేంద్రమైన విలక్షణ గోవా పర్యాటకుల స్వర్గంగా నిలుస్తున్నది. భారత కిరీటంలో ఒక ఆణిముత్యంగా వర్థిల్లుతున్న గోవా చిన్న రాష్ట్రమైన పెద్ద హృదయాన్ని కలిగి ఉంది. మరాఠీ, కోంకన్, ఆంగ్ల భాషలను అధికంగా మాట్లాడే గోవాలో మండవీ, జువారీ లాంటి కొన్ని పుణ్య నదులు ప్రవహిస్తున్నాయి. ఉత్తర, దక్షిణ జిల్లాలుగా విభజించబడిన గోవాలో అక్షరాస్యత రేటు 80 శాతంగా నమోదు అయ్యింది.

వాస్కోడె గామా అతి పెద్ద నగరంగా, మార్గామ్ నగరం వాణిజ్య కేంద్రంగా, పోండా సాంస్కృతిక నగరంగా నేడు గోవా రాష్ట్రం సుందర, సుమధుర అనుభవాలను ఆలవాలంగా భరతమాత ఒడిన ప్రశాంత జీవనానికి నెలవుగా నిలుస్తున్నది.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

## నగరంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ఆందోళన, ఉద్రిక్తల నడుమ రోడ్డుపై బైఠాయింపు, పలువురు నాయకుల అరెస్ట్






**కరీంనగర్** AICC /TPCC ఇచ్చిన పిలుపుమేరకు నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బిజెపి రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్రనేతలైన శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గారిపై, E.D, కేసులు పెట్టి వేధించిన నేపథ్యంలో, ఢిల్లీ కోర్టు E.D,, కేసులను తప్పు పట్టినందున, ఈరోజ కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి కాంగ్రెస్ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరి చైతన్యపురి కాలనీ లోని బిజెపి, ఎంపీ క్యాంపు కార్యాలయంనకు కరీంనగర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వెళ్లి నిరసన తెలుపడానికి శాంతియుతంగా వెళుతుంటే పోలీసులు అడ్డగించి బలవంతంగా అరెస్టు చేసి పి.టి.సి. కి తరలించడం జరిగింది కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజన్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రతిపక్ష పార్టీపై నిరంకుశ పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ఇకనీ ఆటలు సగవని, ఈ డి, ఎలక్షన్ కమిషన్ ద్వారా ప్రతిపక్షాలను భయాందోళనలకు గురిచేసి నోరు నొక్కాలని బ్లాక్ మెయిల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి అక్రమ నిర్ణయాలను కోర్టు ఏ విధంగా కొట్టివేసిందో యావత్ భారత దేశ ప్రజలు గమనిస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు అనేది నేషనల్ వరల్డ్ పత్రిక భారత దేశంలో స్వతంత్ర సమరయోధులు నిర్మించిన పత్రిక, ఆనాడు మోతిలాల్ నెహ్రూ, జవహర్లాల్ నెహ్రూ గార్లు ఈ పత్రిక ద్వారా స్వాతంత్ర పోరాటం గురించి ప్రజలకు తెలపడానికి పెట్టిన పత్రిక, ఈ పత్రిక నడవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు దాంట్లో పనిచేస్తున్న వారికి జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితుల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రూపాయి, రూపాయి జమ చేసి నేషనల్ హెరాల్డ్ పత్రికను కాపాడడం జరిగింది. కానీ బిజెపి ప్రభుత్వం దీంట్లో ఏదో మనీ లాండరింగ్ జరిగిందని సోనియా గాంధీ గారిని, రాహుల్ గాంధీ గారిని ఈడీ పేరుతో దాడులు చేయించి గంటలకు విచారణ చేసి, ఇప్పుడు కోర్టు తీర్పు వెలువడ నంక వీరికి ఎలాంటి సంబంధం లేదని బహిర్గతం అయినంక తెల్ల మొహాలు వేసుకున్నారు, ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి ఆఫీసులో ముట్టడి కార్యక్రమం లో భాగంగా నగరంలో బిజెపి ఆఫీసు లేనందున, ఎంపీ క్యాంపు కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే మమ్ములను అడ్డుకోవడం జరిగింది, బిజెపికి సిగ్గు శరం ఉంటే ఇకనైనా ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాను.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా కక్ష కట్టి సోనియాగాంధీ , రాహుల్ గాంధీ గారిని ఈడీ పేరుతో గంటలు గంటలు విచారణ చేసి, కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే కోర్టు ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని తేల్చింది, ఈ.డి, పేరుతో ఇబ్బందులకు గురిచేసిన బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము, స్వాతంత్ర ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి స్వచ్ఛందంగా సొంత డబ్బులతో నేషనల్ హెరాల్డ్ పత్రిక పెడితే, కక్ష సాధింపు చర్యలతో వేధింపులకు గురి చేసిన బిజెపి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి ఆఫీసుల వద్ద నిరసన చెయ్యాలని మేము శాంతియుతంగా వెళుతుంటే మమ్ములను అక్రమంగా అరెస్టు చేసి పిటిసి కి పంపినారని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో సిరాజు హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, అరుణ్ కుమార్, మల్లికార్జున రాజేందర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, కల్వల రామచందర్, లింగంపల్లి బాబు, బోనాల శ్రీనివాస్,అబ్దుల్ రహమాన్, మూల రవీందర్ రెడ్డి, చర్ల పద్మ, అహమ్మద్ అలీ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్, వీర దేవేందర్, కామ్రెడ్డి రాంరెడ్డి, సలీముద్దీన్, ఎస్ ఏ మోసిన్, పడిశెట్టి భూమయ్య, కాశెట్టి శ్రీనివాస్, కోటగిరి భూమా గౌడ్, పొన్నం మధు, మునిగంటి అనిల్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కోడూరి రవీందర్ గౌడ్, గంట కళ్యాణి, హసీనా, మీసా రమాదేవి, స్వప్న శ్రీ, బషీరుద్దీన్, కుర్ర పోచయ్య, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సరిల్ల రతన్ రాజు, సాయిని తిరుపతి, జీడి రమేష్, తోట అంజయ్య, మంద మహేష్, శిల్పా, సుదర్శన్, కొండ హరీష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షునిగా షేక్ వాహిద్ హుసేన్ గారి నియామకం పట్ల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి హర్షం వ్యక్తం చేస్తున్నది






**ఆదోని డిసెంబర్ 18:**కర్నూలు నగరానికి చెందిన టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరియు హిందూపురం జిల్లా కదిరి నియోజకవర్గ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్ వాహీద్ హుస్సేన్ గారిని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షునిగా నియమించేందుకు పార్టీ అధిష్ఠానం దాదాపుగా ఖరారు చేసినట్లు వస్తున్న వార్తలతో కర్నూలు జిల్లాలో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, టిడిపి జాతీయ కార్యదర్శి, మానవ వనరులు మరియు సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసులు గారు కలిసి ఈ నిర్ణయానికి వచ్చారని ఎలక్ట్రానిక్ మీడియా మరియు పత్రికలలో కథనాలు ప్రచురితమవుతున్నాయి.గత 24 సంవత్సరాలుగా కర్నూలు జిల్లాలోని పట్టణాలు, గ్రామాలలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, మంచి సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన వాహీద్ హుస్సేన్ గారు, పార్టీకి అనుకూలంగా పనిచేస్తూ పరిశీలకుడిగా మంచి ఫలితాలు సాధించారు. ఆయనపై ముఖ్యమంత్రి గారికి, మంత్రి నారా లోకేష్ గారికి ఉన్న విశ్వాసమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని నాయకులు అభిప్రాయపడుతున్నారు. కర్నూలు జిల్లాలో దాదాపు 3 లక్షల మంది, నంద్యాల జిల్లాలో సుమారు 3.7 లక్షల మంది ముస్లిం ఓటర్లు ఉండగా, ఈ రెండు జిల్లాలు కలిపి సుమారు 6.7 లక్షల ముస్లిం ఓటర్లు ఉన్నారు. అంతేకాక, గత 35 సంవత్సరాలుగా రాయలసీమ జిల్లాల నుంచి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎవరికీ నియామకం జరగని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో, రాయలసీమ జిల్లాలన్నింటిలో మంచి సంబంధాలు కలిగిన వాహీద్ హుస్సేన్ గారి నియామకం తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని కార్యకర్తలు, ప్రజలు విశ్వసిస్తున్నారు.ఇంతకు ముందు కర్నూలు జిల్లా నుంచి ఈ స్థాయి పార్టీ బాధ్యత ఎవరికీ దక్కని పరిస్థితిలో, అందరికీ ఆమోదయోగ్యమైన నాయకుడిగా వాహీద్ హుస్సేన్ గారికి ఈ అవకాశం రావడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం పార్టీ భవిష్యత్తుకు కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.ఈ కీలక నిర్ణయం తీసుకున్న పార్టీ అధిష్ఠానానికి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.– ఎ. నూర్ అహ్మద్,– రాష్ట్ర కార్యదర్శి,– మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి.– ఆదోని

## యూరియా కొరత అంటూ రైతులను వేదించొద్దు: సింహాల మోహన్

### రైతులకు సరిపడా యూరియా అందించాలి
### రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం





**చిన్నగొట్టిగల్లు :**యూరియా కొరతంటూ రైతులను వేదించొద్దని చిన్నగొట్టిగల్లు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రమైన చిన్నగొట్టిగల్లు గ్రోమోర్ కేంద్రము వద్ద యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులు, మహిళా రైతులతో మాట్లాడారు. ఉదయం నుంచి యూరియా కోసం వేచి ఉన్న మిషన్ పనిచేయడం లేదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై గ్రోమోర్ కేంద్రం నిర్వాహకులతో మాట్లా డారు. గ్రోమోర్ కేంద్రం కు 150 బస్తాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సింహాల మోహన మాట్లాడుతూ మండలానికి 1500 బస్తాలు వచ్చినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నార న్నారు. మండలంలో రబీ సీజన్లో పంట విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది అందుకు సరిపడా యూరియా తెప్పించాల్సి ఉంది. అయితే అధికారులు ప్రస్తుతం వచ్చిన యూరియా నే సరిపోతుందని చెప్పడం పట్ల మండిపడ్డారు. రైతులు వరితో పాటు ఇతర పంటలకు కూడా యూరియా వాడుతున్నారు. వ్యవసాయ శాఖ వరి, ఉద్యాన పంటలు విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకొని యూరియా ఎంత అవసరం ఉందని గుర్తించాల్సిన అవసరం ఉంది అలా కాకుండా వరి కి మాత్రమే యూరియా లెక్క కట్టడం వల్ల యూరియా కొరత వస్తుందన్నారు. రైతుల అవసరమైన యూరియా ను రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయక పోవడం దారుణం అన్నారు. మండలం లో పెరిగిన సాగు విస్తీర్ణం కు అనుగుణంగా యూరియా అందించాలి లేక పోతే రైతుల తిరుగుబాటు చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్18 : లోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ పన్డ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు

ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులపై సమీక్షా సమావేశం

● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ,డిసెంబర్18 : దక్షిణ కాశీగా పిలువబడుతున్న వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై గురువారం రోజు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దేవస్థానం అతిథి గృహంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన ఆలయ రాజగోపురం నిర్మాణం, ఆలయ విస్తరణ పనులు, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణం, రాజగోపుర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో విపులంగా చర్చించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత కాలపరిమితిలో పూర్తిచేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న నిత్య అన్నదానం భవనం, ఇతర అనుబంధ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే కొత్తగా నిర్మించబడుతున్న భవనాల వద్ద భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిర్మాణ భద్రత, డిజైన్, సాంకేతిక అంశాలపై నిపుణుల సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కె. రాము సెక్షనల్ ఇంజనీర్ ఆర్ అండి బి యస్ ఈ కరీంనగర్, వి. నరసింహ చారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి సిరిసిల్ల,శ్రీధర్ రెడ్డి స్ట్రక్చరల్ కన్సల్టెంట్,రవీందర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ భవన విభాగం ఈయన్ సి,డీఈఈ శాంతయ్య ఆర్ అండ్ బి విభాగం,భవనాల కాంట్రాక్టర్లు. ఈ సమావేశంలో దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి. అశోక్ , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి పనులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సంప్రదాయ శైలిని కాపాడుతూ పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.

# క్రిస్టమస్ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్18 : క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శాంతాక్లాజ్, వేషధారణలతో పాటు నృత్యాలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. క్రిస్టమస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేసే గొప్ప పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని తెలిపారు. క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో ప్రేమ, సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనీనా, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు జిల్లా అధికారులు, పాస్టర్లు ప్రభుదాస్, తిమోతి,ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# సకాలంలో రైతులకు ఎరువులు

● ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ములుగు, డిసెంబర్ 18 :రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని , ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికేషన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓలకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్ కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు, వసతి గృహాలు నిర్వహణపై ప్రత్యేక అధికారులు

● తహసీల్దార్లులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన

● మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్,డిసెంబర్18:ధాన్యం కొనుగోళ్లు, వసతి గృహాలు నిర్వహణపై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏపీఎంలతో కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేసిన ధాన్యంను వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రవాణా చేయు సందర్భంలో వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, మారుతున్న వాతావరణ మార్పుల సమాచారం రైతులకు తెలియపర్చలని, సిబ్బంది ప్రతీ ఒక్కరూ ఫీల్డ్ లో ఉండాలని సూచించారు. ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో జిల్లాలోనీ అన్ని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు, అందరూ హాస్టల్ అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీలు, నిత్యం తనిఖీ చెయ్యాలని, హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్,సానిటేషన్, లపై అవగాహన కల్పించి పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని పిల్లలకు సరిపడ దుప్పట్లు, అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు, పదవ తరగతి పరీక్షలు వస్తున్నదున్న ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, డిజిటల్ తరగతులు నిర్వహించాలని, వసతి గృహాలలో డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన వేడి,వేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె. అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, డిఏఓ విజయనిర్మల, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, మండల ప్రత్యేక అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండల కేంద్రాల నుండి ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్ ను పరామర్శించిన కమాన్ పూర్ కాంగ్రెస్ మండల నాయకులు



కమాన్పూర్ /పెద్దపల్లి, డిసెంబర్18 : పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి ఇటీవల మరణించారు.. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కమాన్ పూర్ మాజీ ఎంపీపీ మల్యాల రాంచందర్ గౌడ్, కమాన్ పూర్ నూతన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సమ్మయ్య గౌడ్ ,అంబీర్ శ్రీనివాస్ పటేల్, సయ్యద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికను గర్భవతి చేసిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

● తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్న ఎస్ఐ సురేష్



భద్రాద్రి కొత్త గూడెం ,డిసెం బర్18( : పినపాక మండలంలో ఓ పాఠశాలలో చదువుతున్న 15 ఏళ్ల బాలికకు ఓ యువకుడు మాయ మాటలు చెప్పి, భయపెట్టించి గర్భవతి చేసిన యువకుడిపై పోలీసులు ఫోక్సోకేసు నమోదు చేశారు. గురువారం ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం పినపాక మండలం లో ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల మైనర్ బాలికను మాయమాటలు చెప్పి, భయపెట్టించి పినపాక మండలానికి చెందిన వ్యక్తి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక ప్రస్తుతం ఆ బాలిక గర్భవతి అయిందన్నారు. ఈ విషయం ఆలస్యంగా బాలిక తల్లికి తెలియడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.


## నవాబుపేట నూతన సర్పంచ్ కు సత్కారం


● గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని కోరిన గ్రామవాసులు



రామగిరి) పెద్దపల్లి,డిసెంబర్18 :రామగిరి మండలం నవాబుపేట గ్రామంలో గ్రామవాసులు గురువారం నూతన సర్పంచ్ ,ఉప సర్పంచ్ లకు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్గా ఎన్నికైన రోడ్డ మౌనిక కుమార్ ను గ్రామస్తులు పూలదండ, సాలువాతో సత్కరించారు. గ్రామంలో ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని అన్నారు. గ్రామ సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని నూతన సర్పంచ్ రోడ్డ మౌనిక కుమార్ హామీ ఇచ్చారు.

## ఈనెల 22 రైతులకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా యూరియా సరఫరా



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్18 :ఈ నెల 20 నుంచి రైతులు ఇంటి నుంచే ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకొనేలా ప్రభుత్వం ప్రయోగాత్మక కార్యక్రమం చేపడుతుందని వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం పినపాక రైతు వేదికలో పెర్టిలైజర్ షాపులు, డీలర్లు, రైతులకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. యూరియా కోసం ఎరువుల షాపులకు, సహకార సంఘాలకు వెళ్లి క్యూలో నిల్చోవడం వంటి సమస్యలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈనెల 20 తర్వాత రాష్ట్రమంతటికీ విస్తరించనుందన్నారు. యూ రియా పంపిణీ ఏటేటా సమస్యాత్మకమవుతోందని ఈ ఏడాది ఆరంభంలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ అంశంపై అధ్యయనం చేసిన వ్యవసాయశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించిందన్నారు. ఇందులో యూరియా సమాచారం ఉంటుందని, రైతు తన పంటలకు అవసరమైన పరిమాణాన్ని, తనకు అనుకూలమైన ఏ డీలరు వద్ద నుంచైనా ముందుగా ఆన్లైన్లో బుక్ చేసుకుని తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్,లలిత కుమారి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## పీహెచ్సీలలో శ్రమదాన కార్యక్రమం






భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్18: జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భద్రాది కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి తుకారామ్ రాథోడ్ ఆదేశాల మేరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పినపాక మండలం జానంపేట, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ లు, వైద్య సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది మొత్తం ఒకే చోట కూర్చొని భోజన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల పరిశుభ్రత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత కీలకమని తెలిపారు.

శుక్రవారం, డిసెంబర్ 19, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

# ప్రాణం తీసిన ప్రేమ వివాహం

- అత్త వేధింపులకు కోడలు బలి
- ఎనిమిది నెలల ముచ్చట.. అంతలోనే అనంతలోకాలకు
- కలలు కన్న కాపురం.. కడతేరిన ప్రాణం
- అత్త వేధింపులే అనూష మృతికి కారణమా





**డిసెంబర్ 19 పరిగి :** ప్రేమించి పెళ్లాడిన ఓ యువతి ఎన్నో కలలతో అత్తారింట్లో అడుగుపెట్టింది. కానీ, ఆ ప్రేమ వివాహం అత్తకు నచ్చలేదు. పెళ్లయిన నాటి నుంచే వేధింపులు మొదలయ్యాయి. చివరకు పెళ్లయిన ఎనిమిది నెలలకే ఆ యువతి అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాద ఘటన వికారాబాద్ జిల్లాలో కలకాలం రేపింది. వివరాల్లోకి వెళ్తేతాండూరు పట్టణం సాయిపూర్ కు చెందిన నరేష్, అనూష అనే యువతీ గత ఎనిమిది నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు.

అయితే వీరి వివాహం నరేష్ తల్లికి ఇష్టం లేదు. తన కొడుకు ప్రేమ పెళ్లి చేసుకున్నాడనే కోపంతో, అత్త మొదటి నుంచి అనూషపై ద్వేషం పెంచుకుంది. నిత్యం అసభ్య పదజాలంతో దూషిస్తూ, మానసికంగా మరియు శారీరకంగా వేధించేదని సమాచారం. పుట్టింటికి వెళ్లినా వదలని గొడవలు గత నాలుగు రోజులుగా వీరి కుటుంబంలో గొడవలు తీవ్రమయ్యాయి. అత్త వేధింపులు భరించలేక అనూష తన పుట్టింటికి వెళ్లిపోయింది.

అయితే, భర్త నరేష్ అక్కడికి వెళ్లి, సర్దిచెప్పి మళ్ళీ తన ఇంటికి తీసుకువచ్చాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే అనూష మృతి చెందడం అనేక అనుమానాలకు తావిస్తోంది.తమ బిడ్డను అత్తామామలే కొట్టి చంపేశారని

అనూ ష కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. "నా చెల్లిని అకారణంగా వేధించేవారు. గొడవల వల్ల ఇంటికి వస్తే, భర్తను నమ్మి తీసు కువె ళ్లాడు.. ఇంతలోనే తనను ప్రాణాల్లేకుండా చేశారు" అని అనూష అన్న కన్నీరు మున్నీరయ్యారు. అనూష మృతికి గల అసలు కారణాలు పోస్టుమార్టం నివేదిక తర్వాత తెలియనున్నాయి.

# మహబూబ్ నగర్ లో దారుణం చోటుచేసుకుంది ఓ యువతిపై అత్యాచారం ఆపై హత్య



**19 మహబూబ్ నగర్ :** ఓ యువతికి మత్తుమందు ఇచ్చి దారుణంగా అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన ఘటన మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం వేముల గ్రామంలో కలకలం రేపింది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట మండలం వేముల గ్రామంలో బుధవారం రాత్రి సర్పంచ్ ఎన్నికల విజయోత్సవాల ర్యాలీని చూడడానికి వెళ్ళిన 22 సంవత్సరాల ఓ యువతి, కి ఓ యువకుడు మాయమాటలు చెప్పి రైతు వేదిక వద్దకు తీసుకువెళ్లి మత్తు ఇచ్చి యువతి అత్యాచారానికి పాల్పడ్డారు.దింతో యువతికి తీవ్ర రక్తస్రావం జరిగి స్పృహ కోల్పోయి అక్కడే పడిపోవడంతో ఇట్టి విషయాన్ని గమనించిన యువకుడు వెంటనే యువతి ఇంటికి వెళ్లి మీ అమ్మాయి ఎన్నికల విజయోత్సవాలలో పెట్టిన సౌండ్ తో రైతు వేదిక వద్ద కుప్ప కూలి పడిపోయిందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు యువకుడిని తీసుకోని సంఘటన స్థలానికి వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న యువతిని గ్రామంలో ఉన్న ఆర్ఎంపి డాక్టర్ వద్ద కు తీసుకువెళ్లగా.. పరిస్థితి విషమంగా ఉంది ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లమన్నాడు. వెంటనే వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ ృవీకరించారు. యువతి మ ృత దేహాన్ని తిరిగి రైతు వేదిక వద్దనే ఉంచారు. తెల్లారేసరికి గ్రామ ప్రజలందరికీ తెలియడంతో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా రక్తం మడుగులో ఉన్న బట్టలు చూసి యువతి హత్యాచారానికి గురైనట్టు భావించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు సిఐ రామక ృష? మూసాపేట ఎస్సై వేణు, అక్కడి ఘటనను పరిశీలించి యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిందా. లేదా అనే కోణంలో దర్యాప్తు చేపట్టి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మ ృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు. యువతి మ ృతికి కారకులైన నిందితులను త్వరలో పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి తెలిపారు.

# నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





**డిసెంబర్ 19 పరిగి :** స్థానిక సంస్థల 3 వ విడత ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే, బుధవారం జరిగిన 3 వ విడత సర్పంచ్ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం దోమ, కుల్కచర్ల, పరిగి, పూడూర్, చౌడాపూర్, మండలాల పరిధిలో గల గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ప్రజా ఆశీర్వాదంతో భారి మెజార్టీతో సర్పంచ్, లుగా గెలుపొందడం జరిగింది. దీనిలో భాగంగానే శుక్రవారం పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ని కలిసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీగా తరలి వచ్చిన నూతన సర్పంచ్, లను కలిసి వారికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... బిఆర్ఎస్ పార్టీ పై నమ్మకంతో ప్రజల ఆశీర్వాదంతో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, లు అందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై మీ గ్రామల అభివ ృద్ధికి క ృషి చేయాలన్నారు. ప్రజలు మీపై నమ్మకం ఉంచి మిమ్మల్ని ఎన్నుకున్నారు.

కాబట్టి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. మనం అధికారంలో ఉన్న లేకున్నా గ్రామాల అభివ ృద్ధి ఆగదు ప్రతి సర్పంచ్ నిబద్ధతతో గ్రామ అభివ ృద్ధికి పాటుపడి పనిచేయాలని వారికి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్, పార్టీ పై వ్యతిరేకత మొదలైంది. అందుకే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కడు తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పని అయి పోయిందనే దానికి నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల ఫలి తాలే అన్నారు. రెండేళ్లు ఓపిక పడితే మళ్లీ వచ్చేది మన బిఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ కెసిఆర్ హాయంలో వారి సూచనల మేరకు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని వారికి సూచి ంచారు. ఈ కార్యక్రమంలో

ఆయా మండలాల బిఆర్ఎస్

పార్టీ అధ్యక్షులు, నూతన సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# హెల్త్ అలర్ట్.. ప్రజలను ఎక్కువగా భయపెడుతోన్న వ్యాధులు ఇవే



2025 సంవత్సరం మరికొన్ని రోజుల్లో మనకు వీడ్కోలు చెప్పబోతోంది. కానీ ఆరోగ్య విషయానికి వస్తే, ఈ సంవత్సరం మనందరికీ ఎన్నో భయానక అనుభవాలను మిగిల్చింది. టెక్నాలజీ, ఏఐ వంటి అభివ ృద్ధులు మన జీవితాలను సులభం చేసినప్పటికీ, మన ఆరోగ్యం మాత్రం అనేక సమస్యలను ఎదుర్కొంది. పిల్లలు, యువకులు, వ ృద్ధులు అన్న తేడా లేకుండా చాలా మంది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోయి రోడ్డున పడ్డాయి.భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా 2025లో అనేక వ్యాధులు తీవ్ర ప్రభావం చూపాయి. గుండె జబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, క్యాన్సర్ వంటి దీరకాలిక వ్యాధులు కూడా పెద్ద సమస్యగా నిలిచాయి. అలాగే.. వైరల్ జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే అనారోగ్యాలు ఈ ఏడాది ఎక్కువగా కనిపించాయి.గుండె జబ్బులు ఈ సంవత్సరం ఆరోగ్య పరంగా ఎక్కువగా భయపెట్టిన సమస్యలలో గుండె జబ్బులు మొదటి స్థానంలో ఉన్నాయి. ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారికే వచ్చే వ్యాధిగా భావించిన గుండెపోటు, ఇప్పుడు చిన్న వయసు వారినీ కూడా ప్రభావితం చేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా గుండెపోటుతో మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్‌లో వ్యాయామం చేస్తూ, ఆటలు ఆడుతూ లేదా సాధారణ పనులు చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయిన వారి వీడియోలు సోషల్ మీడియాలో తరచుగా కనిపిస్తు న్నాయి. 2025లో ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఆరోగ్యంగా కనిపించే యువకుల్లో గుండెపోటు కేసులు

ఎక్కువగా నమోద య్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివే దిక ప్రకారం, భారతదేశంలో జరిగే మొత్తం మర ణాలలో దాదాపు మూడో వంతు గుం డెపోటుల వల్లనే జరుగుతున్నాయి. దీని వల్ల గుండె జబ్బులు దేశంలో మరణాలకు ప్రధాన కారణంగా మారాయని స్పష్టమవుతోంది.

# పాలిచ్చే స్త్రీలు థైరాయిడ్ మందులు తీసుకోవచ్చా



ఇటీవలి సంవత్సరాలలో మహిళల్లో థైరాయిడ్ సమస్యలు గణనీయంగా పెరిగాయి. థైరాయిడ్ అనేది మెడలో ఉన్న గ్రంథి, ఇది శరీరం అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తించడానికి సహాయపడే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. గర్భం, ప్రసవం తర్వాత హార్మోన్ల మార్పులు, జీవనశైలి థైరాయిడ్ అసమతుల్యతకు కారణమవుతాయి. అయితే, పాలిచ్చే మహిళలు థైరాయిడ్ మందులు తీసుకోవచ్చా లేదా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. .థైరాయిడ్ అసమతుల్యత పాలిచ్చే మహిళలను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఇది అలసట, బలహీనత, మానసిక స్థితిలో మార్పులు, పాల ఉత్పత్తిపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది. ఈ సమయంలో, తల్లి తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఆమె ఆరోగ్యం తన బిడ్డను నేరుగా ప్రభావితం చేస్తుంది.తల్లిపాలు ఇచ్చే మహిళలు థైరాయిడ్ మందులు తీసుకోవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. ఈ మందులు సాధారణంగా సురక్షితమైనవని, శిశువుకు ఎటువంటి హాని కలిగించవని చెబుతున్నారు. అయితే, వాటిని వైద్యుడి సలహా మేరకు తీసుకోవాలి. సూచించిన మోతాదు ప్రకారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా థైరాయిడ్ స్థాయిలను పర్యవేక్షించడం చాలా అవసరం.

# 18ఏళ్ళ తర్వాత 2026లో కుజ,బుధులతో వీరికి డబుల్ ధమాకా బెనిఫిట్స్



వేద జ్యోతిషశాస్త్రంలో గ్రహాల సంచారం అన్ని రాశుల వారి జీవితాలను ప్రభావితం చేస్తుందన్న విషయం ప్రతి ఒకరికి తెలిసిన విషయమే. 2026సంవత్సరం త్వరలో రాబోతుంది .2026 సంవత్సరంలో గ్రహాల అధిపతి అయిన, ధైర్యానికి, శౌర్యానికి, ప్రతీక అయిన కుజుడు, వ్యాపారదాత అయిన బుధుడు 18ఏళ్ళ తర్వాత సంయోగం చెందబోతున్నారు. మకర రాశిలో జరగనున్న ఈ సంయోగం కొన్ని రాశులవారికి సంపదలను ఇస్తుంది. మరి ఆ అద ృష్ట రాశులేమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. కుంభరాశికుంభ రాశి వారికి కుజ బుధుల కలయిక చాలా ప్రయోజనాలను చేకూరుస్తుంది. దీనివల్ల మీరు మీ పని లోను వ్యాపారం లోను పురోగతిని చూస్తారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారు మంచి ఫలితాలను చూస్తారు. కొత్త వ్యాపారాలను ప్రారంభించడానికి ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో తండ్రితో మీ సంబంధం బలపడుతుంది. ఇది కుంభ రాశి వారికి చాలా అనుకూలమైన సమయం. ఏ పని చేసినా విజయం వరిస్తుంది. తులారాశితులారాశి జాతకులు 2026 సంవత్సరంలో బుధ కుజుల కలయిక కారణంగా సానుకూల ఫలితాలను పొందు తారు. ఈ కలయిక తులా రాశి లోని నాలుగవ ఇంట్లో జరుగుతుంది కాబట్టి ఈ సమయంలో మీరు సౌకర్యాలను, విలాసాలను అనుభవిస్తారు. వాహనాలను, ఆస్తులను కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఆర్థిక లాభాలు కలుగుతాయి. నూతన ఆదాయ వనరులు తెరుచుకుంటాయి. సంబంధాలలో సామరస్యం పెరుగుతుంది. కుటుంబం సంతోషంగా ఉంటుంది. ఈ సమయంలో అనేక ప్రాజెక్టులలో పాల్గొంటారు. 2026 సంవత్సరంలో కుజ బుధుల కలయిక కారణంగా ధనుస్సు రాశి జాతకులు అద ృష్ట జాతకులు అవుతున్నారు.

# వాస్తు ప్రకారం మెట్లు ఎలా ఉండాలో ఒకసారి పరిశీలించుకోండి.. మీ ఇంట్లో మెట్లు కూడా చూడండి



ఇంటి నిర్మాణం అంటేనే వాస్తుపై ఆధారపడివుంటుంది. మనదేశంలో కచ్చితంగా వాస్తును అనుసరిస్తారు. ఇంటికి ఎంత ప్రాధాన్యముందో, మెట్లకు కూడా అంతే ప్రాధాన్యం వాస్తు ప్రకారం ఉంటుంది. ఇల్లు కట్టుకునేముందు మెట్లు, మేడ ఎక్కడ ఉన్నాయి? ఎలా ఉన్నాయి? ఏవిధంగా రూపుదిద్దుకున్నాయి. ఏదిక్కులో ఉన్నాయనే విషయాలు చాల ప్రధానం. ఇంటి నిర్మాణంకన్నా మెట్ల నిర్మాణంలో లోపంవల్లే కుటుంబ సభ్యులకు కష్టాలు ఎదురవుతాయని వాస్తు శాస్త్రానికి ప్రామాణిక గ్రంథమైన విశ్వకర్మ చెబుతోంది.మెట్లను వర్తులాకారంలో, ఏటవాలుగా, మిశ్రమ ఆకారంలో, వక్రంగా కడుతుంటారు.ఏటవాలుగా కట్టిన ఇంట్లో ఎప్పుడూ శుభకార్యాలు జరుగుతంటాయని వాస్తు చెబుతోంది.వర్తులాకారంలో కడితే ఇంట్లోనివారు ఇబ్బందులను, సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.వక్రంగా కట్టినా ఇవే సమస్యలు ఎదురవుతాయి.ఏటవాలుగా మెట్లు కట్టి, కొంతదూరం తర్వాత వదిలేసి, మధ్యలో చతురస్రాకారంలో వంపును వదిలేసి మెట్లు కడితే మంచిది.ఇలాంటి మెట్ల వల్ల సిరిసంపదలకు లోటుండదు.ప్రశాంతంగా జీవిస్తారు. సరిసంఖ్యలో మెట్లు ఉండాలి.దీనివల్ల సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. పురోగతి లభిస్తుంది.మెట్ల ఎత్తు 18 అడుగులు ఉండొచ్చు.విశాలంగా నిర్మించుకుంటే అనారోగ్య సమస్యలు రావు.

# మరింత లాభాల బాటలో షారూఖ్



భారతదేశంలో క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అది ఒక భారీ వ్యాపారం. ఈ వ్యాపారంలో అత్యంత విజయవంతమైన యజమానులలో షారూఖ్ ఖాన్ ఒకరు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ ద్వారా కూడా ఆయన కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్నారు.ఒక ఐపీఎల్ జట్టుకు ఆదాయం ప్రధానంగా మూడు మార్గాల ద్వారా వస్తుంది.టీవీ ప్రసార హక్కులు , సెంట్రల్ స్పాన్సర్‌షిప్ ద్వారా వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని బీసీసీఐ అన్ని జట్లకు పంచుతుంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ , స్పాన్సర్‌షిప్: జట్టు జెర్సీపై ఉండే లోగోలు, ఇతర స్థానిక స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీ ఆదాయం లభిస్తుంది. టికెట్ అమ్మకాలు, ప్రైజ్ మనీ: మ్యాచ్ టికెట్ల అమ్మకాలు, టోర్నీలో గెలిస్తే వచ్చే ప్రైజ్ మనీ అదనం.లాభాల లెక్కలు (అంచనా):వార్షిక ఆదాయం: ఒక ఐపీఎల్ సీజన్ ద్వారా కేకేఆర్ సుమారు రూ. 250 నుంచి రూ. 270 కోట్ల వరకు ఆదాయాన్ని గడిస్తోంది.ఖర్చులు: ఆటగాళ్ల జీతాలు, జట్టు నిర్వహణ, ప్రయాణ ఖర్చులు వంటి వాటి కోసం సుమారు రూ. 100 కోట్లు ఖర్చు అవుతాయి.నికర లాభం : అన్ని ఖర్చులు పోను, ఒక్కో సీజన్‌కు కేకేఆర్ ఫ్రాంచైజీకి రూ. 150 నుంచి రూ. 170 కోట్ల నికర లాభం వస్తుందని నివేదికలు చెబుతున్నాయి. షారూఖ్ ఖాన్ వ్యక్తిగత వాటా: కేకేఆర్ జట్టులో షారూఖ్ ఖాన్‌కు 55 శాతం వాటా ఉంది (మిగిలిన వాటా జూహీ చావ్లా, ఆమె భర్త జయ్ మెహతా వద్ద ఉంది). ఈ లెక్కన, ఫ్రాంచైజీకి వచ్చే లాభాల్లో షారూఖ్ ఖాన్ వాటా ఒక్క ఏడాదికి సుమారు రూ. 80 కోట్ల వరకు ఉంటుందని అంచనా.పెరుగుతున్న నెట్ వర్త్: కేకేఆర్ జట్టు విలువ, ఐపీఎల్ ప్రాచుర్యం పెరగడం వల్ల షారూఖ్ ఖాన్ ఆస్తి భారీగా పెరిగింది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, ఆయన నికర ఆస్తి విలువ సుమారు రూ. 12,490 కోట్లు. గత ఏడాదిలో ఆయన ఆస్తి సుమారు రూ. 5,000 కోట్లు పెరగడం గమనార్హం. ఇందులో కేకేఆర్ సాధించిన విజయాలు (ముఖ్యంగా 2024 ఐపీఎల్ టైటిల్) కీలక పాత్ర పోషించాయి. సినిమాల్లో పరాజయాలు ఎదురైనా, క్రికెట్ రంగంలో ఆయన వేసిన వ్యూహాలు బాక్సాఫీస్ హిట్ల కంటే ఎక్కువ ఫలితాలను ఇస్తున్నాయి. ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ఇప్పటికే కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు) వంటి ఆటగాళ్లను కొనుగోలు చేసి మరింత బలోపేతం అయింది. జట్టు విజయవంతమైతే, షారూఖ్ లాభాల బాట మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయం.

# నార్త్‌లో మ్యాచ్‌లు నిర్వహించొద్దు



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్

ఉత్తర భారతదేశంలో డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు తీవ్ర పొగమంచు సమస్య ఉండటంతో ఆ కాలంలో అక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించొద్దని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ బీసీసీఐని కోరారు. ఆ సీజన్‌లో మ్యాచ్‌లు పెడితే అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతారని, ఇది క్రికెట్ ప్రేమికులను మోసం చేసినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో బుధవారం జరగాల్సిన భారత్ – దక్షిణాఫ్రికా మధ్య నాలుగో టీ20 మ్యాచ్ తీవ్ర పొగమంచు కారణంగా టాస్ కూడా వేయకుండానే రద్దుకావడంపై థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎకానా స్టేడియాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ఆట కొనసాగించడం అసాధ్యమైంది. దీనితో ఉత్తర భారతంలో శీతాకాలంలో మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన శశి థరూర్ మాట్లాడుతూ, “డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో పొగమంచు సాధారణమే. ఆ సమయంలో బంతి కూడా కనిపించని పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఎలా నిర్వహిస్తారు” అని ఆయన ప్రశ్నించారు. “నిన్న దేశం మొత్తం నిరాశకు గురైంది. భారత్ – దక్షిణాఫ్రికా మ్యాచ్ చూడాలని ఎదురు చూసిన అభిమానులు తీవ్రంగా బాధపడ్డారు. కాబట్టి నా వాదన ఒక్కటే. ఈ కాలంలో మ్యాచ్‌లను దక్షిణ భారతంలో నిర్వహించాలి” అని థరూర్ సూచించారు. “నా నియోజకవర్గమైన తిరువనంతపురంలో అద్భుతమైన స్టేడియం ఉంది. మేమంతా సిద్ధంగా ఉన్నాం. ఇక్కడ వాతావరణ పరిస్థితులు చాలా అనుకూలంగా ఉంటాయి. ఇక్కడికి వచ్చి మ్యాచ్‌లు ఆడండి” అని ఆయన అన్నారు. డిసెంబర్ చివర్లో మహిళల క్రికెట్ జట్టు తిరువనంతపురంలో ఆడబోతోందని గుర్తుచేసిన థరూర్, షెడ్యూలింగ్ చేస్తూ వాతావరణ పరిస్థితులను బీసీసీఐ తప్పకుండా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.“కేరళతో పాటు దక్షిణ భారతంలోని ఇతర ప్రాంతాల్లో ఈ తరహా పొగమంచు సమస్య ఉండదు. కాబట్టి డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలో మ్యాచ్‌లు వద్దు క్రికెట్ అభిమానులను మోసం చేయొద్దు” అని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై బుధవారం రాత్రి సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో కూడా థరూర్ పోస్టు చేశారు. లఖ్‌నవూలో ఏక్యూఐ 411గా ఉండగా, తిరువనంతపురంలో కేవలం 68 మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. “పొగమంచు కారణంగా మ్యాచ్ ప్రారంభించలేకపోయారు. ముందే తిరువనంతపురంలో షెడ్యూల్ చేసి ఉంటే సమస్యే ఉండేది కాదు” అని ఆయన విమర్శించారు. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లో శశి థరూర్‌తో పాటు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మధ్య ఈ అంశంపై ఆసక్తికర చర్చ జరిగింది. డిసెంబర్ 15 నుంచి జనవరి 15 మధ్య మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై మరింత జాగ్రత్త అవసరమని శుక్లా అంగీకరించారు. “ఈ కాలంలో తరచూ వాతావరణ సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టి షెడ్యూలింగ్‌లో ఎక్కువ శ్రద్ధ పెట్టాలి” అని ఆయన తెలిపారు.దీనికి స్పందించిన థరూర్, జనవరిలో జరిగే మ్యాచ్‌లను కేరళకు మార్చాలని సూచించారు. అయితే ఇది కేవలం కేరళకే సంబంధించిన అంశం కాదని శుక్లా స్పష్టం చేశారు. “బీసీసీఐ రొటేషన్ పాలసీ ప్రకారం కేరళకు ఇప్పటికే మ్యాచ్‌లు వస్తున్నాయి” అని ఆయన చెప్పారు.

# రోల్ బాల్ వరల్డ్ కప్ విజేతగా భారత్!



రోల్ బాల్ వరల్డ్ కప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. దుబాయ్ వేదికగా జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత పురుషుల జట్టు 11-10 తేడాతో, మహిళల జట్టు 3-2 తేడాతో కెన్యా పురుషుల, మహిళల జట్లను ఓడించాయి. ఈ గెలుపుతో ప్రపంచకప్ టైటిల్స్‌ను ముద్దాడాయి.ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కెన్యా భారత పురుషుల జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఒక దశలో భారత్ వెనుకంజలో నిలిచినప్పటికీ.. పుంజుకుని ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. ఇది భారత పురుషుల జట్టుకు 5వ ప్రపంచకప్ టైటిల్. మహిళలకు మూడో ప్రపంచకప్ టైటిల్. ఈ మెగా ఈవెంట్‌లో భారత్, కెన్యా, పోలాండ్, అర్జెంటీనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలు పాల్గొన్నాయి.2023లో పూణేలో జరిగిన ప్రపంచకప్‌లో కెన్యా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈసారి దుబాయ్ గడ్డపై భారత్ రెండు విభాగాల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. భారత మూలాలున్న ఈ క్రీడలో మన జట్లు ప్రపంచ స్థాయి ఆధిపత్యాన్ని చెలాయించాయి. భారత పురుషుల జట్టు విజయంలో రోహన్ దాభాడే, హితేష్ సింగ్, యష్ రాశియా, హర్షల్ ఘుగే కీలక పాత్ర పోషించాడు.రోలా బాల్ అనేది భారత్‌లో పుట్టి వినూత్నమైన క్రీడ. సింపుల్‌గా చెప్పాలంటే.. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రోలర్ స్కేటింగ్ కలిసిన ఆట. ఈ క్రీడలో ఆటగాళ్ళు రోలర్ స్కేట్స్ ధరించి, బంతిని డ్రిబ్లింగ్ చేస్తూ ఎదుటి జట్టు గోల్ పోస్ట్‌లోకి పంపాలి. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు ఉంటారు. కానీ మైదానంలో ఒకేసారి 6 మంది మాత్రమే ఆడతారు. ఇందులో ఒక గోల్ కీపర్ ఉంటాడు.ఆటగాళ్ళు స్కేటింగ్ చేస్తూ బంతిని చేత్తో పట్టుకుని బాస్కెట్ బాల్ తరహాలో డ్రిబ్లింగ్ చేయాలి. బంతిని ఒక చేత్తో లేదా రెండు చేతులతో పాస్ చేయవచ్చు. కానీ గోల్ వేసేటప్పుడు మాత్రం ఒక చేయి మాత్రమే ఉపయోగించాలి. నిర్ణీత సమయంలో ఏ జట్టు ఎక్కువ గోల్స్ చేస్తే ఆ జట్టు విజేతగా నిలుస్తుంది. భారత్‌లో పుట్టిన ఈ క్రీడను ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో ఆడుతున్నారు.


# ఆపరేషన్ ఐపీఎల్..

ఈ ఏడాది పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. పెహల్గామ్ ఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌ని భారత్ వణికించింది. అదే రీతిలో అటు మహిళలు, పురుషుల క్రికెట్‌లో కూడా పాకిస్థాన్‌పై టీమ్‌ఇండియా ఆధిపత్యం చలాయించింది. ఇప్పుడు మరోసారి పాకిస్థాన్‌కు మరో గట్టి దెబ్బ తగిలింది. అది బీసీసీఐ నిర్వహించే ఐపీఎల్ రూపంలో. మంగళవారం అనగా డిసెంబరు 16న జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)ను చిక్కుల్లోకి నెట్టేసింది. వచ్చే ఏడాది ఒకే సమయంలో అనగా మార్చి 2026లో ఈ రెండు లీగ్‌లు ప్రారంభం కానున్నాయి. అయితే గతంలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ప్రాతినిధ్యం వహించిన 11 మంది విదేశీ ఆటగాళ్లను ఇప్పుడు ఐపీఎల్ ఎగరేసుకుపోయింది. దీని ఫలితంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సుమారు రూ.27.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ వేదికగా జరుగుతోన్న సూపర్ లీగ్‌లోని వివిధ జట్ల తరపున ఆడుతున్న 11 మంది కీలక ఆటగాళ్లను ఐపీఎల్ యాజమాన్యాలు నిన్న జరిగిన వేలంలో భారీ ధరలకు దక్కించుకున్నాయి. ఇందులో 10 మందిని వేలంలో కొనగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ ముందే రిటైన్ చేసుకుంది. నివేదికల ప్రకారం.. ఐపీఎల్, పీఎస్ఎల్ రెండు సీజన్లు కూడా వచ్చే ఏడాది మార్చి 26 నుండే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఒకే సమయంలో రెండు లీగ్‌లు పోటీ పడితే, ఆటగాళ్లు సహజంగానే ఆర్థికంగా లాభదాయకమైన, ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ ఉన్న ఐపీఎల్‌కే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఆటగాళ్లు పీఎస్ఎల్‌ను వదిలి ఐపీఎల్‌ను ఎంచుకోవడం వల్ల పాకిస్తాన్ లీగ్ తన కళను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది పీఎస్ఎల్ నిర్వాహకులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో పీఎస్ఎల్ నిర్వాహకులు దిద్దుబాటు చర్యలు మొదలుపెడుతున్నట్లు సమాచారం. పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు చెందిన క్వెట్టా గ్లాడియేటర్స్, ఇస్లామాబాద్ యునైటెడ్ వంటి జట్లు తమ ప్రధాన విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం వల్ల ఆ జట్లు భారీగా బలహీనపడ్డాయి. ఇప్పుడు ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కొత్త ఆటగాళ్లను వెతుక్కోవడం పీఎస్ఎల్ ఫ్రాంచైజీలకు పెద్ద సవాలుగా మారింది.




# మెక్‌గ్రాత్ రికార్డును బద్దలుకొట్టిన నాథన్ లియాన్

ఆస్ట్రేలియా స్పిన్ మాంత్రికుడు నాథన్ లైయన్ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో యాషెస్ టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన లైయన్, ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి గ్లెన్ మెక్‌గ్రాత్ (563 వికెట్లు) రికార్డును తుడిచిపెట్టేశాడు. ఈ మ్యాచ్‌కు ముందు లైయన్ 562 వికెట్లతో ఉన్నాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో మొదట ఓలీ పోప్‌ను అవుట్ చేసి మెక్‌గ్రాత్ రికార్డును సమం చేశాడు. అదే ఓవర్ చివరి బంతికి బెన్ డకెట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి 564వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఆస్ట్రేలియా తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అవతరించాడు.ఆస్ట్రేలియా తరపున షేన్ వార్న్ (708 వికెట్లు) అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు లైయన్ రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో లైయన్ ప్రస్తుతం ఆరో స్థానంలో ఉన్నాడు. గ్లెన్ మెక్‌గ్రాత్ తన 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌లో 124 మ్యాచ్‌లు ఆడి, 563 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో, అతను 29 ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు పడగొట్టాడు. మెక్‌గ్రాత్ చివరి టెస్ట్ తర్వాత పద్దెనిమిది సంవత్సరాల తర్వాత, నాథన్ లియాన్ ఇప్పుడు తన టెస్ట్ వికెట్ల సంఖ్యను అధిగమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన అడిలైడ్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అతను ఈ ఘనతను సాధించాడు. బెన్ డకెట్‌ను అవుట్ చేయడం ద్వారా లియాన్ తన 564వ టెస్ట్ వికెట్‌ను తీసుకున్నాడు. లియాన్ తన 141 టెస్ట్‌లలో 261వ ఇన్నింగ్స్‌లో మెక్‌గ్రాత్‌ను అధిగమించాడు.విశేషమేమిటంటే, లైయన్ తన క్రికెట్ కెరీర్ ప్రారంభానికి ముందు అడిలైడ్ ఓవల్ మైదానంలోనే పిచ్ క్యూరేటర్‌గా పనిచేశాడు. ఇప్పుడు అదే మైదానంలో ఆస్ట్రేలియా దిగ్గజం రికార్డును అధిగమించడం ఒక సినిమా లెవల్ ట్విస్ట్ అని క్రికెట్ అభిమానులు కొనియాడుతున్నారు. లైయన్ తన రికార్డును బద్దలు కొట్టిన సమయంలో గ్లెన్ మెక్‌గ్రాత్ కామెంట్రీ బాక్స్‌లో ఉన్నాడు. తన రికార్డు పోయిందని సరదాగా నటిస్తూ, పక్కనే ఉన్న కుర్చీని విసిరేయబోతున్నట్లు మెక్‌గ్రాత్ ఇచ్చిన రియాక్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.



# తెల్లని దుస్తుల్లో మెరిసిపోతున్న స్మృతి మంధాన

భారత మహిళా స్టార్ క్రికెటర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సోషల్ మీడియాలో తన తాజా ఫోటోలతో సందడి చేస్తోంది. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్మృతి మంధాన.. తెల్లటి వన్-పీస్ డ్రెస్‌లో ఎంతో అందంగా కనిపించింది. బుగ్గపై డింపుల్, ముఖంలో చిరునవ్వుతో ఉన్న ఆమె ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.గత నెలలో స్మృతి మంధాన వ్యక్తిగత జీవితంలో కొన్ని ఒడిదుడుకలు ఎదురైన విషయం తెలిసిందే. పలాష్ ముచ్చల్‌తో వివాహం రద్దయిందని స్వయంగా స్మృతి మంధాన సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ వార్త అభిమానులను కొంత ఆందోళనకు గురిచేసింది. అయితే కష్టకాలం నుంచి ఆమె వేగంగా కోలుకుంటోంది. “క్రికెట్టే నా సర్వస్వం, నా మొదటి ప్రేమ” అని ఆమె ఇటీవల పేర్కొంది. తాజా ఫోటోల్లో ఆమె ఉత్సాహంగా ఉండటం చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.క్రికెట్ మైదానంలో స్మృతి మంధాన సందడి మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ 21 నుండి భారత్, శ్రీలంక జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో స్మృతి కీలక పాత్ర పోషించనుంది. జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు సారథ్యం వహించనుంది.మహిళల ప్రీమియర్ లీగ్ మొదటి మ్యాచ్‌లోనే ఆసక్తికర పోరు జరగనుంది.



శుక్రవారం, డిసెంబర్ 19, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

12


# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్



మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# హద్దుమీరిన అభిమానం

## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# ఏఐ మార్ఫింగ్ ఫొటోలపై మండిపడ్డ నటి నివేదా థామస్

ప్రముఖ నటి నివేదా థామస్ తన ఫొటోలను కొందరు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా ప్రచారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చట్టవిరుద్ధమని, తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని పేర్కొంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఇటీవల నివేదా థామస్ క్రీమ్ కలర్ చీరలో ఉన్న ఒక అందమైన ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఫొటో వైరల్ అవ్వగా, కొందరు ఆకతాయిలు దానిని ఏఐ సాయంతో అసభ్యకరంగా మార్చి ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడం ప్రారంభించారు. ఈ విషయం ఆమె దృష్టికి రావడంతో తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నివేదా తన ప్రకటనలో, "నా అనుమతి లేకుండా నా ఫొటోను ఏఐ సాయంతో మార్చి సర్క్యులేట్ చేస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఇది చాలా బాధాకరం. ఆమోదయోగ్యం కాదు, చట్టవిరుద్ధం కూడా. ఇది నా వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే" అని పేర్కొన్నారు. "ఈ విషయాన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. అజ్ఞాత ఖాతాల ద్వారా ఇలాంటివి చేస్తున్న వారు వెంటనే ఆ కంటెంట్‌ను తొలగించాలి. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు. ఇటువంటి వాటిని ఎవరూ షేర్ చేయవద్దు, ప్రోత్సహించవద్దు" అని ఆమె విజ్ఞప్తి చేశారు. 'జెంటిల్మన్', 'నిన్ను కోరి', 'జై లవకుశ', 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రాలతో నివేదా థామస్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు.

# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న-చె÷-లలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే. ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది. కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.



# నాకు మరో ట్యాగ్ వద్దు... అమ్మానాన్న ఇచ్చిన ట్యాగ్ చాలు : అడివి శేష్

హీరోలు తమ పేరు ముందు బిరుదులు, ట్యాగ్‌లు పెట్టుకోవడం సాధారణం. కానీ, యువ కథానాయకుడు అడివి శేష్ మాత్రం అందుకు భిన్నం. తన పేరుకు ముందు ఎలాంటి ట్యాగ్ పెట్టుకోకపోవడానికి గల కారణాన్ని ఆయన తాజాగా వెల్లడించారు. "మా అమ్మానాన్న నాకు చిన్నప్పుడే 'అడివి శేష్' అనే ట్యాగ్ ఇచ్చారు. అందుకే మరో ట్యాగ్ వద్దు అనుకున్నా. ఏదో ఒక ట్యాగ్ పెట్టుకుని, పీఆర్ వాళ్లతో లోగోలు చేయించుకోవడం నాకు నచ్చదు. తరతరాలు గుర్తుండిపోయే సినిమాలు తీసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించడమే నాకు ఇష్టం" అని ఆయన స్పష్టం చేశారు. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ చిత్రం 'డెకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, 'డెకాయిట్' చిత్రానికి మృణాల్ ఠాకూర్ ప్రత్యేక ఆకర్షణ అని తెలిపారు. సినిమాల మధ్య గ్యాప్ ఎందుకు వస్తుందన్న ప్రశ్నకు.. "ఒక చిన్న టీజర్ కోసమే గంటల తరబడి కష్టపడ్డాం. నాణ్యమైన సినిమాను ప్రేక్షకులకు అందించాలనేదే నా ఉద్దేశం. అందుకే ఆలస్యమైనా ఫర్వాలేదు" అని వివరించారు. 'డెకాయిట్' చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ఉగాదికి విడుదల కానుందని తెలిపారు.



# రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు

ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమ్రింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు.





Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com